బొబ్బిలి వీణకు అంతర్జాతీయ ఖ్యాతి లభించేలా కృషి : కలెక్టర్ నాగలక్ష్మి

విశాలాంధ్ర-విజయనగరం: బొబ్బిలి వీణ స్థానిక సంప్రదాయ కళగా మిగిలి పోకుండా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మార్కెటింగ్ జరిగేలా చూస్తామని కలెక్టర్ నాగలక్ష్మి తెలిపారు. అందు కోసం హస్త కళాకారుల కు అవసరమగు సాంకేతిక నైపుణ్య శిక్షణలు ఇచ్చి ప్రోత్సహిస్తామని పేర్కొన్నారు. బొబ్బిలి వీణ వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్ క్రింద అవార్డ్ కు నామినేట్ అయిన సందర్భంగా కళాకారులను కలసిన అనంతరం శుక్రవారం కేంద్ర బృందం కలెక్టర్ ను తన ఛాంబర్ లో కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వీణలు తయారు చేసే కళా కారులకు కావలసిన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసు కుంటామన్నారు. జాతీయస్థాయిలో జియోగ్రాఫికల్ ఇండెక్స్ తో అనుసంధానం చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర బృందం సభ్యులు రాబిన్ చరియన్, నమీరా, జిల్లా చేనేత అధికారి మురళి కృష్ణ, అభివృద్ధి అధికారి వసంత, జిల్లా పర్యాటక అధికారి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఛార్జీల పెంపుదలను ప్రతిఘటించండి

రౌండ్ టేబుల్ సమావేశంలో వామపక్షాల పిలుపు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: ప్రస్తుతం సామాన్యులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కన్నీళ్లు పెట్టిస్తున్నాయని విద్యుత్ ఛార్జీల పెంపుదలను ప్రతిఘటించాలని వామపక్ష నేతలు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక అమర్ భవన్ లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్ రంగరాజు, సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు రెడ్డి శంకర్రావు, సిపిఐ ఎంఎల్ జిల్లా నాయకులు బెహరా గిరిప్రసాద్ అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ, సిపిఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ, సిపిఐ ఎం ఎల్ జిల్లా కార్యదర్శి బెహరా శంకర్రావులు మాట్లాడుతూ ప్రస్తుతం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల వ్యవహరిస్తున్న తీరు అత్యంత దారు ణంగా ఉందన్నారు. అందులో ప్రస్తుతం. విద్యుత్వాడకం పెరగటం కాదు. ప్రభుత్వం ఒకేసారి సర్దుబాటు చార్జీలపేరుతో మూడు పోట్లు పొడి చిందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుమ్మక్కయి ప్రజలకు షాక్ ఇస్తున్నా యనీ ఆరోపించారు. స్లాబులుగా మార్చే శారని ప్రజల కళ్ళు కప్పి గత పది ఏళ్ల నుంచి వాడుకున్న కరెంటుకు బిల్లులు కట్టినా మళ్లీ సర్దుబాటు చార్జీల పేరుతో జనం నెత్తిన తాజాగా 6 వేల కోట్ల రూపాయల భారం వేశారని తెలిపారు. కరెంట్ బిల్లులే కాకుండా ఫిక్స్ చార్జీలు, కస్టమర్ చార్జీలు, సర్ చార్జీలు, విద్యుత్ సుంకం, సర్దుబాటు చార్జీలు ఇలా రకరకాల పేర్లు పెట్టి జనాన్ని పీల్చి పిప్పి చేస్తున్నా రన్నారు. అసలు చార్జీల కంటే కొసరు చార్జీలు ఎక్కువయ్యాయి అన్నారు. దీనివల్ల పేద,మధ్య తరగతి ప్రజలు నలిగి పోతున్నారు. కరెంట్ చార్జీల పెంపుకు వ్యతిరేకంగా కరపత్రం ప్రసారం చేసి ప్రజలను చైతన్య వంతులను చేసి భవిష్యత్ పోరాటాలకు సిద్ధంగా ఉన్నామన్నారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకి సురేష్ , మహిళా సమాఖ్య నాయకులు బాయి రమణమ్మ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి అప్పారావు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు బి వాసు, ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఏ రాములు, ప్రజానాట్యమండలి నాయకులు కాళ్ళ కృష్ణ, ఐద్వా మహిళా సంఘం నాయకురాలు పి.రమణమ్మ, శ్రామిక మహిళా నాయకులు లక్ష్మీ, ఏఐఎఫ్టీయు జిల్లా కార్యదర్శి ఎస్ కనకరాజు పాల్గొన్నారు.

నేడు జిల్లాకు కేంద్ర సామాజిక న్యాయశాఖ మంత్రి నారాయణ స్వామి

- 434 మంది విభిన్న ప్రతిభావంతులకు ఉపకరణాల పంపిణీ
- ఏర్పాట్లపై జెసి మయూర్ అశోక్ ఆదేశం

విశాలాంధ్ర-విజయనగరం: జిల్లాలోని విభిన్నప్రతిభా వంతులకు అవసరమైన ఉపకరణాలను కేంద్ర ప్రభుత్వ సంస్థ అలిమ్ కో సహాయంతో పెద్ద ఎత్తున పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. నగరంలోని రాజీవ్ స్టేడియంలో శనివారం ఉదయం 10 గంటలకు నిర్వహించే కార్యక్రమంలో జిల్లాలోని 434 మంది విభిన్నప్రతిభా వంతులకు ఒక్కొక్కరికి రూ.42 వేలు విలువైన బ్యాటరీతో నడిచే మోటరైజ్డ్ మూడు చక్రాల సైకిళ్లను కేంద్ర సామాజిక సాధికారిత సహాయ మంత్రి ఏ.నారాయణ స్వామి శనివారం జరిగే కార్యక్రమంలో అందజేయనున్నారు. దీంతోపాటు విజయనగరం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో గుర్తించిన 310 మందికి ఉపకరణాలు అందజేసేందుకు ఏర్పాట్లు చేశారు. జిల్లాలో ఈ ఏడాది ఏప్రిల్ నెలలో నియోజకవర్గాల వారీగా నిర్వహించిగ గుర్తింపు శిబిరాల ద్వారా 2337 మందికి ఉపకరణాలు అందజే సేందు కు గుర్తించగా వారం దరికీ ఆయా నియోజకవర్గాల్లో పంపిణీకి కూడా ఏర్పాట్లు చేస్తున్నారు. కేంద్ర మంత్రి పర్యటన నేపథ్యం లో రాజీవ్ స్టేడియంలో ఉపకరణాల పంపిణీ ఏర్పాట్లపై జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ శుక్రవారం స్టేడియంను సందర్శించి ఏర్పాట్లపై అధికా రులతో సమీక్షించారు. పంపిణీకి అవసరమైన సహాయ సిబ్బందిని, సహకా రాలను మునిసిపల్ కార్పొరేషన్ ద్వారా అందించాలని మునిసిపల్ కమిషనర్ శ్రీరాములు నాయుడుకు సూచించారు. వేదికవద్ద ఏర్పాట్లు చేయా లని మెప్మా పి.డి. సుధాకర్‌కు సూచించారు. విద్యుత్ అంతరాయం లేకుండా ఏర్పాట్లు చేయాలని డి.ఇ. ధర్మరాజు, ఏ.డి.ఇ.లను ఆదేశించారు. ఆయా శాఖల అధికారులను సమన్వయంతో ఏర్పాట్లుచేయాలని విభిన్న ప్రతిభావంతుల శాఖ ఏ.డి. జగదీష్‌కు సూచించారు. డి.సి.హెచ్.ఎస్. డా.గౌరీశంకర్, డి.ఎస్.ఓ. మధు సూధన్, సెట్విజ్ సి.ఇ.ఓ. రాంగోపాల్ పాల్గొన్నారు.

మనస్థాపంతో యువకుడు మృతి

విశాలాంధ్ర-రామభద్రపురం : జీవితంపై విరక్తి చెంది మనస్థాపనతో ఒక యువకుడు మృతి చెందాడని స్థానిక ఎస్సై సురేంద్రనాయుడు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రం వసంతల వీధికి చెందిన మడక తిరుపతిరావు కుమారుడు మడక సంతోష్ కుమార్ 30 సం, ఈనెల 11న అతని ఇంటి వద్ద గడ్డి మందు సేవించాడు. ఈ విషయం బంధువులు గమనించడంతో ఆయనను రామభద్రపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అక్కడ డాక్టర్లు ప్రాథమిక చికిత్స జరిపి మరింత మెరుగైన వైద్యం కొరకు విశాఖపట్నం కింగ్ జార్జ్ ఆసుపత్రికి తరలించారు. రెండు రోజులు చికిత్స అనంతరం శుక్రవారం సంతోష్ కుమార్ మృతి చెందాడని ఎస్సై తెలిపారు. తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని అన్నారు. శవ పంచనామాజరిపి మృతదేహాన్ని బంధువులకు అప్పగించామని అన్నారు. సంతోష్ ఖాళీగా ఉండడంతో, వ్యసనాలకు బానిసై మంది సేవించి ఆత్మ చేసుకున్నాడని ఎస్ఐ తెలిపారు. సంతోష్ కుమార్ కు వివాహము జరగలేదు. చేతి కింద వచ్చిన కొడుకు మృతి చెందడంతో ఆ కుటుంబ సభ్యులు కన్నీరు మున్ని రు గా ఏడ్చారు.

పైడితల్లి సిరిమాను చెట్టును దర్శించుకున్న ఎమ్మెల్యే

విశాలాంధ్ర-నెల్లిమర్ల: ఉత్తరాంధ్రుల ఇలవేల్పు విజయనగరం పైడితల్లి అమ్మవారి సిరిమాను నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు శుక్రవారం దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడ్డుకొండ పసుపు కుంకుమ సమర్పించి హారతి ఇచ్చారు. అమ్మవారి సిరిమాను చెట్టును దర్శించుకున్నవారిలో జెడ్పీటీసీ గదల సన్యాసినాయుడు, వైసిపి మండల అధ్యక్షులు చనమల్లు వెంకటరమణ, మండల వ్యవసాయ సలహామండలి అధ్యక్షులు జమ్ము అప్పలనాయుడు, నాయకులు తుమ్మ వెంకటరమణ పాల్గొన్నారు.

అక్రమ అరెస్టు నుంచి బాబు బయటపడాలని పూజలు

విశాలాంధ్ర-జామి: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టునుంచి బైటపడాలని, ఆయన ఆరోగ్యం బాగు పడి, ఆయనకు మనో స్థైర్యం కలగాలని కోరుతూ మండలంలోని అన్నంరాజుపేటలో గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎన్నింటి అప్పలరాజు ఆధ్వర్యంలో టీడీపీ నేతలు శుక్రవారం శ్రీకనకదుర్గమ్మకు ప్రత్యేకంగా పూజలు జరిపారు. ముందుగా అమ్మవారికి పంచామృతాభిషేకం చేసిన అనంతరం కుంకుం పూజలను చేసారు. ఎన్నింటి అప్పలరాజు ఆయన సతీమణీ , గ్రామ మాజీ సర్పంచ్ ఎన్నింటి మంగమ్మ దంపతులు ఈపూజలో పాల్గొన్నారు. ఈఅరాచక ప్రభుత్వంపై పోరాడేందుకు చంద్రబాబు శక్తిని ఇవ్వాలని, ప్రజా స్వామ్యాన్ని పరిరక్షించి భారత రాజ్యాంగాన్ని అమలయ్యేలా చూడాలని కోరారు.

పరిశోధన పత్రాలు రూపొందించాలి

విశాలాంధ్ర-నెల్లిమర్ల: సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో పరిశోధన పత్రాలను రూపొందించడంలో అధ్యాపకులు దృష్టి సారించాలని వైస్ ఛాన్సెలర్ ప్రొఫెసర్ ప్రశాంత్ కుమార్ మహంతి పిలుపుని చ్చారు. శుక్రవారం ఆయన 'వర్క్‌షాప్ ఆన్ రీసెర్చ్ అండ్ పబ్లికేషన్స్ ' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష- రోగులకేమిటీ ఈ శిక్ష?

-ఆలస్యంగా ప్రజాప్రతినిధుల హాజరు -విద్యుత్ సౌకర్యం లేక రోగుల అవస్థలు

- చేసేది లేక ఇంటి దారిపట్టిన వృద్ధులు

విశాలాంధ్ర-మెరకముడిదాం: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం రామయ్యవలస పంచాయతీలో జరిగిన కార్యక్రమం అబ్బాస్ పాలయ్యింది. ఈకార్యక్రమం మాజీ డీసీఎంఎస్ చైర్మన్ సిరువూరు వెంకటరమణ రాజు ప్రారంభించారు. ప్రజాప్రతినిధులు ఆలస్యంగా హాజరుకావడంతో అనేక ఇక్కట్లకు గురయ్యారు, కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయకపోవడంతో పాటుగా వృద్ధులు ఇంటి బాట పెట్టారు అధికారులు రోగుల సంఖ్య 400 చెప్పినప్పటికీ అంత సంఖ్యలో హాజరైన దాఖలాలు లేవు, హాజరైన రోగులకు కూడా కనీస సౌకర్యాలు అధికారులు ప్రజాప్రతి నిధులు కల్పించక పోవడం అనేక అవస్థలకు గురయ్యారు. వృద్ధులు పడిన పాటలు అన్నీ ఇన్ని కావు, ఉక్క పోతతో రోగులు అలమటించారు , కనీసం రోగులకు కూర్చునే ఏర్పాటులకు కూడా కరువయ్యాయి, వృద్ధులకు చింతచెట్టు ఆధారం అయింది. ప్రస్తుత రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ తనయుడు సందీప్ కుమార్ 12.30 నిమిషాలకు హాజరైనంతవరకు స్థానిక నేతలు సిబ్బంది నిరీక్షించవలసిన పరిస్థితి ఏర్పడింది. రోగులు అధిక సంఖ్యలో హాజరైనప్పటికీ కనీస సౌకర్యాలు లేకపోవడంతో వృద్ధులు పడిన పాటలు అన్నీ ఇన్ని కావు రోగులకు జనరల్ ఫిజీషియన్ సింధుజ పూజ అనిల్‌కుమార్ రెడ్డి పరీక్షించారు. అనంతరం రోగులకు అవసరమైన మేరకు ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు కోట్ల వెంకట్రావు వైస్ ఎంపీపీ హరిబాబు. ఎంపీడీఓ రత్నం, ఎంఈఓ 2 ప్రసాద్ రావు. డిప్యూటీ తహశీల్దార్ గిరిధర్, సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్లకు జీతాలు చెల్లించాలి

జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రటరీ మునకాల శ్రీనివాస్ డిమాండ్

విశాలాంధ్ర-బొబ్బిలి: కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆసుపత్రి ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏఐటీయూసీ జిల్లా సమితి ఇచ్చిన పిలుపు లో భాగంగా శుక్రవారం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో శా నిటేషన్ , పెస్ట్ కంట్రోల్ , సెక్యూరిటీ గార్డ్స్, సూపర్వైజర్స్‌లకు గత మూడు నెలలుగా వేతనాలు మంజూరు కాక తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని అందుకు నిరసనగా నల్ల బ్యాడ్జీలు ధరించి విధులు నిర్వహించారు. అనంతరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆసుపత్రి సూపరింటెండెంట్ అధికారి డాక్టర్ గేదెల శశి భూషణ్ రావుకి పలు డిమాండ్ లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రటరీ మునకాల మాట్లాడుతూ పెండింగ్ జీతాలు చెల్లించి ప్రభుత్వం ఇచ్చిన జీవోల ప్రకారంగానే కాంట్రాక్టర్లు చేత జీతాలు ఇప్పించి వర్కర్ల సమస్యలను సామరస్యంగా పరిష్కారం చేయాలని లేనియెడల రానున్న రోజుల్లో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఉద్యమం తీవ్రతరం చేస్తామని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుధ్య సెక్యూరిటీ టెస్ట్ కంట్రోల్ వర్కర్స్ సూపర్వైజర్ పాల్గొన్నారు.

మహిళలను కించపరిచేలా మాట్లాడితే ఊరుకోం!

మాజీ మంత్రి పడాల అరుణ

విశాలాంధ్ర-గజపతినగరం: మహిళలను కించ పరిచేలా మాట్లాడితే చూస్తూ ఊరుకోమని మాజీ మంత్రి జనసేన పార్టీ నాయకురాలు పడాల అరుణ శుక్రవారం తమ స్వగృహమందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి నీ హెచ్చరించారు తరచూ మహిళలను అగౌరవ పరిచేలా మాట్లాడడం సరికాదన్నారు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పై వ్యక్తిగత విమర్శలు చేయడం పట్ల ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు ప్రజలకు సకాలంలో రేషన్ అందని పరిస్థితి ఏర్పడిందని అలాగే ఇసుక మాఫియా భూ దందాలు రుషికొండ నీ బోడికొండ చేశారని రాజధాని లేని రాష్ట్రంగా తయారు చేశారని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై విరుచుకుపడ్డారు ఈ కార్యక్రమంలో గజపతినగరం మండల పార్టీ అధ్యక్షులు మునకాల జగన్నాథ రావు మామిడి దుర్గాప్రసాద్ పడాల శరత్ చంద్ర మురళి రామకృష్ణ పాల్గొన్నారు.

దసరాకు విజయనగరం ఆర్టీసీ ప్రత్యేక బస్సు సర్వీసులు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: దసరా, పైడిమాంబ పండుగుల సందర్భంగా విజయనగరం జిల్లా ఆర్టీసీ సాధారణ చార్జితో హైదరాబాద్, విజయవాడకు ప్రత్యేక బస్సు సర్వీసులను నడపనున్నట్లు జిల్లా ప్రజారవాణాధికారి సీహెచ్ అప్పలనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. 19, 20 తేదీల్లో సాయంత్రం 4 గంటలకు విజయ నగరం నుంచి హైదరాబాద్ బస్సులు బయలుదేరుతాయన్నారు. 20, 21 తేదీలో హైదరాబాద్ నుంచి విజయనగరానికి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశామన్నారు. ఈ సర్వీసులకు ఏపీఎస్ఆర్టీసీ ఆన్లైన్.ఇన్ వెబ్సైట్ ద్వారా టిక్కెట్లు బుక్ చేసుకునే సదుపాయం ఉందన్నారు. ప్రయాణికులు రెండు వైపులా ఒకేసారి టిక్కెట్ బుక్ చేసుకుంటే చార్జీల్లో 10 శాతం రాయితీ ఉంటుందన్నారు. విజయ దశమి సందర్భంగా విజయవాడకు ప్రత్యేక బస్సులను అద్దె ప్రాతిపదికన ఇవ్వనున్న ట్టు తెలిపారు. దసరా, పైడిమాంబ పండుగను దృష్టిలో ఉంచుకుని సాధారణ చార్జీలతో విజయనగరం నుంచి విశాఖపట్టణం, బొబ్బిలి, చీపురుపల్లి, ఎస్ కోట మార్గాల్లో అదనపు బస్సులు నడప నున్నట్టు ప్రజారవాణాధికారి తెలిపారు.

రానుపోను టిక్కెట్ తీసుకుంటే 10శాతం రాయితీ

ఆర్టీసీ డిపో మేనేజర్ కె.రమేష్

శృంగవరపుకోట : దసరా పండుగ సెలవుల్లో రాజమండ్రి, విజయవాడ, హైదరాబాద్ వంటి నగరాలకు ప్రత్యేక బస్సులు నడుపుచున్నట్లు డిపో మేనేజర్ కె.రమేష్ వెల్లడించారు. స్థానిక విలేకరులతో డీఎం రమేష్ శుక్రవారం మాట్లాడుతూ ఈ ప్రత్యేక బస్సులు ప్రయాణికుల సౌకర్యార్థం సాధారణ చార్జీలతో నడుపుచున్నట్లు తెలిపారు. అంతే కాకుండా ప్రయాణికులు ఎక్కడ నుంచి ఎక్కడికైనా రానుపోను ఒకేసారి టికెట్ తీసుకున్న వారికి చార్జీలో 10 శాతం రాయితీ ఇస్తున్నట్లు చెప్పారు. ఈ సదవకాశాన్ని వినియోగించుకుని సుఖం సురక్షిత ప్రయాణానికి పేరు గాంచిన ఆర్టీసీని ఆదరించ వలసినదిగా డిపో మేనేజర్ కె.రమేష్ విజ్ఞప్తి చేశారు.

సంక్షేమ పథకాలు వినియోగించుకోవాలి : ఎంపీపీ



విశాలాంధ్ర-మెంటాడ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని మండల ఎంపీపీ రెడ్డి సన్యాసినాయుడు తెలిపారు మండలంలోని కైలాం గ్రామంలో జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమం గ్రామ సర్పంచ్ గండి శ్యామలాదేవి అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో ఎంపీపీ మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామాల్లోనూ జగనన్న సురక్ష కార్యక్రమం అత్యంత వైభవంగా జరుగుతుందని ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రతి ఒక్కరు సద్వి ని చేసుకోవాలని అందులో భాగంగా కండ్లు కనిపించని వృద్ధులకు కళ్లద్దాలు పంపిణీ చేశారు అనారోగ్యంతో ఇంటి వద్ద బాధపడుతున్న వారికి సచివాలయ పరిధిలో ఆరోగ్య ఉచిత శిబిరాలు ఏర్పాటు చేసి మందులు ఇవ్వడం జరుగుతుందని శిబిరాల పాల్గొని పేర్లు నమోదు చేసుకొని ఉచిత ఆపరేషన్లకు చేయించుకోవాలని ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షులు రాయి పెల్లి రామారావు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వైఎస్ ఎంపిపిలు సారికి ఈశ్వరరావు పొట్టంగి దుర్గ సచివాలయాలు కన్వీనర్ కనిమెరక త్రినాథ్ ఎంపీడీవో త్రివిక్రమరావు జడ్పిటిసి ప్రతినిధి లెంక రత్నాకర్ నాయుడు చింతలవలస గ్రామ సర్పంచ్ కలిశెట్టి సూర్యనారాయణ వైద్యాధికారి శృతి గ్రామ కార్యదర్శిలు అప్పలనాయుడు వర్మ సత్యనారాయణ సచివాలయ సిబ్బంది ఆరోగ్య సిబ్బంది అంగన్వాడి సూపర్వైజర్ హైమావతి సిబ్బంది పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం

అడ్డాపుశిలలో కొత్త కలెక్టరేట్ కాంప్లెక్స్ నిర్మాణం

విశాలాంధ్ర-పార్వతీపురం/పార్వతీపురం టౌన్: కొత్త సమీకృత కలెక్టరేట్ కాంప్లెక్స్ నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ శుక్రవారం అడ్డాపుశిలలో పరిశీలించారు. పార్వతీపురం పట్టణం శివార్లలోని అడ్డాపుశిల వద్ద 59.80 ఎకరాల్లో కలెక్టరేట్ నిర్మాణానికి స్థలం ప్రతిపాదించారు. శుక్రవారం హైదరాబాద్కు చెందిన కన్సల్టెంట్ గ్రూప్ ఆకార్ ప్రతినిధి ఆషిద్ తో కలిసి జిల్లా కలెక్టర్ స్థలాన్ని సందర్శించారు. కన్సల్టెంట్ స్థలాన్ని సందర్శించిన తరువాత, స్థలం నిర్మాణానికి అనుకూలంగా ఉందని అభిప్రాయపడ్డారు. గతంలో కలెక్టర్, ఇతర అధికారులు పలుమార్లు సందర్శించి స్థలాన్ని ఖరారు చేశారు. జిల్లా ఏర్పాటుకు ముందు గత జిల్లా యంత్రాంగం కూడా భవన నిర్మాణానికి స్థలాన్ని ప్రతిపాదించింది. అడ్డాపుశిలలో కొత్త ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ రాబోతోంది. జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పరిపాలనకు సరిపోయే, ప్రజల సౌకర్యార్థం ఒక అందమైన భవనాన్ని తీసుకురావడానికి ప్రతి అంశాన్ని పరిశీలించాలని కన్సల్టెంట్ కు సూచించారు. అడ్డాపుశిల అనువైన ప్రదేశం అని భవిష్యత్తులో మరిన్ని అవసరాలు తీర్చడానికి ప్రభుత్వం వద్ద భూమి అందుబాటులో ఉందని అన్నారు. అత్యుత్తమ సమీకృత కలెక్టరేట్లలో ఇదొకటి కాగలదని ఆయన అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో రహదారులు, భవనాలు శాఖ ఇన్ ఛార్జ్ కార్యనిర్వాహక ఇంజినీర్ ఎస్.వేణుగోపాల్, ఉప కార్యనిర్వాహక ఇంజినీర్ ఏ. అప్పాజీ, టిడ్కో ఇంజినీర్లు, తహశీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

తర్పింటాయిల్ తాగిన బాలునికి అస్వస్థత



విశాలాంధ్ర-కురుపాం: కురుపాం మండలం గుమ్మ లో నీరు అనుకునీ టర్పెంట్ ఆయిల్ తాగిన 2 ఏళ్ల బాలుడు కొండగొర్రి సాత్విక్.తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. పరిస్థితి విషమించడంతో జిల్లా ఆసుపత్రికి మెరుగైన వైద్యం కోసం తరలించారు.

పింఛనుదారుల సంఘ సమావేశంలో పలు తీర్మాణాలు

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం మన్యం జిల్లా పింఛనుదారుల సంఘ సమావేశం అసోసియేషన్ అధ్యక్షులు గంటా జగన్నాథం అధ్యక్షతన స్థానిక రైతు బజార్ సమీపంలో ఉన్న పింఛనుదారుల సంఘ భవనంలో జరిగింది. సమావేశానికి హాజరైన సభ్యులు చర్చించి పలుతీర్మాణాలు ప్రతిపాదించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా చెల్లిస్తున్న పింఛను 1వ తేదీ నాటికి చెల్లించాలని, ప్రభుత్వం వారు మంజూరు చేసిన కరువు భృతి, ఇతర అరియర్లు సకాలంలో ఎటువంటి జాప్యం లేకుండా చెల్లించాలని ఏపీ రాష్ట్ర ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ తీర్మానించగా సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు.

యూటిఎఫ్ మండల శాఖ ఎన్నిక

విశాలాంధ్ర-కురుపాం: యూటీఎఫ్ కురుపాం మండల శాఖను యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు తోట రమేష్ ఆధ్వర్యంలో కురుపాం లో శుక్రవారం ఎన్నిక జరిగింది. ఈ ఎన్నికకు యుటిఎఫ్ జిల్లా కార్యదర్శిలు బి. కూర్మారావు ఎన్నికల అధికారిగా, ఎన్ శ్రీరాములు ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించారు. గౌరవ అధ్యక్షులుగా ఎస్ . సీతారాం, అధ్యక్షులుగా బి. కరువులు, సహాధ్యక్షులుగా కె.రవి, మహిళా సహాధ్యక్షులుగా బి. ఉమామహేశ్వరి, ప్రధానకార్యదర్శిగా ఎం. చలపతిరావు, కోశాధికారిగా యు. వెంకట్రమణ తో పాటు 11 మంది కార్యదర్శులతో కూడిన శాఖను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నిక కాబడిన కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల హక్కుల కోసం నిరంతరం పోరాడి హక్కులు సాధించుకునే వరకు పోరాడుతామని అన్నారు.

జగనన్నకి చెబుదాం కార్యక్రమానికి పోటెత్తిన అర్జీదారులు

దీర్ఘకాలిక సమస్యల పరిష్కారాన్ని కోరుతూ సమస్యలు వివరించిన ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి

విశాలాంధ్ర-వీరఘట్టం(పార్వతీపురం): వీరఘట్టం మండలంలో శుక్రవారం మండల స్థాయిలో జరిగిన జగనన్నకి చెబుదాం కార్యక్రమానికి అర్జీదారులు పోటెత్తారు. 173 మంది ప్రజలు తమ సమస్యలను తెలియజేస్తూ జిల్లా కలెక్టరు నిశాంత్‌కుమార్ కు అర్జీలను అందజేశారు. కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఆర్.గోవిందరావు, ఆర్.డి.ఓ కె.హేమలతలతో కలిసి అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జెకెసి వినతులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులకు హితవు పలికారు.జెకెసి ప్రతిష్టాత్మకమైన కార్యక్రమమని, దీనిపై అధికారులు చిత్తశుద్ధితో పనిచేసి నాణ్యమైన పరిష్కారం చూపాలని అన్నారు. అధికారులు ఇకపై మండల స్థాయిలో పర్యవేక్షణ చేసి తగిన సమాచారంతో సమావేశానికి హాజరు కావాలని తెలిపారు. జెకెసి ముగిసిన పిదప మండలస్థాయి అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి సమస్యల పరిష్కార దిశగా కృషి చేయాలని అధికారులకు పిలుపునిచ్చారు. అర్జీదారులు తమ సొంత సమస్యలు,వీధిలో ఉన్న సమస్యలు, గ్రామాల్లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని కోరగా, దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి జిల్లా కలెక్టరుకు తమ సమస్యలను వివరించారు. వీరఘట్టం ప్రధాన రహదారి విస్తరణ పనులు వేగవంతంగా చేపట్టాలని కోరారు.వీరఘట్టంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు శాశ్వత భవనాలు మంజూరుచేయాలని కోరారు.వీరఘట్టం ముచ్చర్ల వీధిలో పారిశుధ్యం అధ్వాన్నంగా ఉందని, రక్షిత మంచినీరు సక్రమంగా రావడంలేదని తెలిపారు.వీరఘట్టం మేజర్ పంచాయతీలోని పలు వీధుల్లో ఉన్న మహిళలకు సొంత ఇల్లు లేక అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నందున ప్రభుత్వం స్థలాలు ఇప్పించాలని కోరారు. దశమంత పురంలో రహదారులు నిర్మించాలని, స్మశానవాటికను అభివృద్ధి చేయాలని, తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు.వీరఘట్టం ఒట్టిగడ్డి సమీపంలో ఉన్న స్మశాన వాటికను అభివృద్ధి చేయాలని ,రోడ్డు నిర్మించాలని కోరారు.వీరఘట్టం కళింగ వైశ్య సంఘం సభ్యులకు కమ్యూనిటీ భవనం నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని కోరారువీరఘట్టంకు మంజూరైన ఐటిఐ కాలేజీ నిర్మాణాన్ని వేగవంతంగా చేపట్టేందుకు కృషి చేయాలని తెలిపారు. వీరఘట్టం -విశాఖపట్నం కు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని, వీరఘట్టంకు పాలకొండ, పార్వతీపురం ల నుండి నైట్ హాల్టు బస్సులను ఏర్పాటుచేయాలని కోరారు. వీరఘట్టం మేజర్ పంచాయతీ ప్రజలకు అచ్చెపువలస సమీపంలో ఇచ్చిన ఇళ్ల స్థలాల్లో ఇల్లు కట్టేందుకు ఎవరు ముందుకు రావడంలేదని.. ఇందుచేత వీరఘట్టంకి సమీపంలో ఇల్లు స్థలాలు ఇవ్వాలని అర్జీ ఇచ్చారు.వీరఘట్టం రెల్లివీధి సమీపంలో ఉన్న స్మశాన వాటికను అక్కడరహదారిని అభివృద్ధి చేయాలని వీరఘట్టం ప్రభుత్వ ఆసుపత్రిని 30 పడగల ఆసుపత్రిగా మార్చాలని కోరుతూ అర్జీ ఇచ్చారు. జె.గోపాలపురం రహదారిని బాగు చేయాలని వినతి ఇచ్చారు.వీరఘట్టం కస్పా వీధి సమీపంలో ఉన్న ఒట్టి గెడ్డ కు రక్షణ గోడ నిర్మించాలని, ఆ వీధిలో తాగునీటి పరిష్కరించాలని కోరారు. తొలుత మండలానికి విచ్చేసిన జిల్లా కలెక్టరుకు పాలకొండ శాసనసభ్యులు విశ్వసరాయి కళావతి, మండల అధ్యక్షులు దమలపాటి వెంకట రమణ నాయుడు దుస్సాలువ, పుష్పగుచ్ఛంతో సత్కరించారు. ఈకార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గర్భిణుల వసతిగృహాన్ని సందర్శించిన ఎస్టీ కమిషన్ చైర్మన్

విశాలాంధ్ర-గుమ్మలక్ష్మీపురం : గుమ్మలక్ష్మీ పురం లో గల గర్భిణీ స్త్రీల వసతిగృహాన్ని ఏపీ రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డివిజి శంకర్రావు శుక్రవారం సందర్శించారు గిరిజన గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం వైద్య సేవలు అందుతున్నదీ లేనిది పరిశీలించారు ఈ కేంద్రానికి జనరేటర్ ఏర్పాటు చేయాలని గర్భిణీ స్త్రీలు విజ్ఞప్తి చేశారు అనంతరం భద్రగిరి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను పరిశీలించారు ఈ సందర్భంగా వైద్యులతో సమావేశమై రోగులకు సేవలు అందుతున్నది లేనిది నూతన భవన నిర్మాణం చిన్నపిల్లల కేంద్రం పనితీరు తదితర అంశాలను చర్చించారు అనంతరం రోగులతో మాట్లాడే వైద్య సేవలపై ఆరా తీశారు. చివరగా గుమ్మలక్ష్మీపురం ఏకలవ్య పాఠశాలను సందర్శించారు విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు మీ పిల్లల భవిష్యత్తు కోసం ప్రభుత్వం మంచి పాఠశాలలను ఏర్పాటు చేసిందని వీటిని సద్వినియోగం చేసుకొని మీ పిల్లలను ఉన్నతులుగా తీర్చిదిద్దాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం పలు గిరిజనుల సంఘాల నుండి వినతి పత్రాలు తీసుకున్నారు ఈయన వెంట ఏ టి డబ్ల్యూఓ లు చంద్రమోహన్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్‌లో యుగంధర్ పెంటయ్య ఎలిమెంట్పేట సిఐ సత్యనారాయణ ఎస్ఐ షణ్ముఖరావు తదితర ఉద్యోగులు గిరిజన సంఘాల ప్రతినిధులు ఉన్నారు.

పాఠశాల నిర్వహణ భేష్

విశాలాంధ్ర-సీతంపేట: పెద్దూరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో శుక్రవారం తల్లిదండ్రుల సమావేశం నిర్వహించగా మండల ఎడ్యుకేషన్ అధికారులు ఎం ఆనందరావు, డి సూర్యచంద్రరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల వర్క్‌బుక్స్ పరిశీలించి పాఠశాల నిర్వహణ చాలా బావుందని, విద్యార్థులంతా క్రమశిక్షణతో ఉన్నారని, వారికి అందించే విద్య విధానాలు నాణ్యత ప్రమాణాలతో ఉన్న సందర్భంగా ఉపాధ్యాయులు కు అభినందించారు. విద్యార్థులు తల్లిదండ్రులు పిల్లలకు ప్రతిరోజు పాఠశాలకు పంపించాలని వారి చదువుకు ప్రోత్సహించాలని తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎం ఎస్ ప్రసాద్, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత నెల్లి సత్యంనాయుడు, వెల్ఫేర్ అసిస్టెంట్ గాయత్రి, పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం

వైస్ ఎంపిపి రెడ్డి సురేష్

విశాలాంధ్ర-సాలూరు రూరల్: జగనన్న ఆరోగ్య సు రక్ష కార్యక్రమం పేదలకు వరమని వైస్ ఎంపిపి రెడ్డి సురేష్ అన్నారు. శుక్రవారం నార్లవలస పంచాయతీ పరిధిలో ఉన్న తాడిలోవ గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని వైస్ ఎంపిపి రెడ్డి. సురేష్ ప్రారంభించారు.వైద్య శిబిరాన్ని పరిశీలించి,ప్రజలకు అందుతున్న వైద్య సేవల వివరాలు తెలుసుకున్నారు.ఐసిడియస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్ ను పరిశీలించి, పోషకాహారాన్ని రుచి చూశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఆరోగ్య సురక్ష కార్యక్రమం చారిత్రాత్మక ఘట్టమన్నారు.గ్రామాలకే స్పెషలిస్ట్ వైద్యులు తరలివచ్చి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు ఇవ్వడం మునుపెన్నడూ చూడలేదన్నారు. గిరిజన గ్రామాలలో ఈ పథకం వలన అత్యంత మేలు జరుగుతుందన్నారు. ప్రజలంతా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమం లో ఎంపిడిఓ గొల్లపల్లి పార్వతి, ఎమ్మార్వో, స్థానిక సర్పంచ్ బేటుకూరి రామ్మూర్తి, ఎంపిటిసి సీదరపు అనూష, ఐసిడియస్ సూపర్ వైజర్ రెడ్డి ధనలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

తెట్టంగిలో జెఎఎస్ : డీఐఓ

విశాలాంధ్ర-బెలగాం : వీరఘట్టం మండలం తెట్టంగిలో జగనన్న ఆరోగ్య సురక్ష (జెఎఎస్) కార్యక్రమాన్ని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డిఐఒ) డాక్టర్ టి. జగ న్మోహన రావు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రతీ కౌంటర్ వద్ద ప్రజలకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. వివరాలపై సిబ్బందిని ఆరా తీశారు. ఒపి నమోదు వివరాలు రికార్డులో పరిశీలించారు. ముఖ్యంగా జెఎఎస్ లో ఆరోగ్య తనిఖీల్లో కొత్తగా గుర్తించిన బిపి, మధుమేహం, రక్తహీనత గల కిశోర బాలికలు, కఫం పరీక్షల ద్వారా కొత్తగా నమోదైన క్షయ వ్యాధిగ్రస్తులు, కళ్ళ తనిఖీలకు వచ్చిన వారిలో కేటరాక్ట్ ఆపరేషన్లకు ఎంత మందిని గుర్తించారు, రిఫరల్ అవసరమైన వారిని పర్యవేక్షణ, కొత్తగా గుర్తించిన లెప్రసీ లక్షణాలు ఉన్నవారు, పిల్లల్లో పుట్టుక లోపాలు గుర్తించడం తదితర అంశాలపై దృష్టి సారించి, వారికి పూర్తిస్థాయిలో వైద్యం అందజేయాలన్నారు. అనంతరం అంగన్వాడీ స్టాల్ ను పరిశీలించి స్టాల్‌లో ఏర్పాటుచేసిన ప్రతీ పౌష్టికాహారం ఆవశ్యకతను వివరించాలన్నారు. కార్యక్రమంలో పిహెచ్సి వైద్యాధికారులు ఎ.మానస, పి.ఉమామహేశ్వరి, స్పెషలిస్ట్ వైద్యులు, సర్పంచ్ ఎ.విజయమ్మ, పరిసినాయుడు, మార్కెట్ యార్డు చైర్మన్ పి.లక్ష్మణరావు, ఎంపిటిసి ఎస్. వరలక్ష్మి, పంచాయతీ సెక్రటరీ బి.బంగారుబాబు, తదితర్లు పాల్గొన్నారు.

హడలెత్తిస్తున్న శునకాలు...

మనుష్యలపై దాడులు పెరిగిపోతున్నా... అరికట్టలేకపోతున్న అధికారులు

విశాలాంధ్ర-వేపాడ: అడవుల కంటే గ్రామాలే దారుణంగా తయారయ్యాయి. సాధారణంగా అడవుల్లో పెద్ద జంతువులు చిన్న జంతువులపై దాడి చేసి ఆహారం సంపాదించుకుంటాయి. కానీ గ్రామాల్లోని కుక్కలు మాత్రం ఎవరికి హాని చేయని మూగ జీవాలైన మేకలు, గొర్రెలు, నాటుకోళ్లు, ఆవులు, గేదెలతో పాటు మనుషులపైన కూడా దాడులు చేస్తూ ప్రాణాలు హరిస్తున్నాయి. పూర్వం గ్రామాల్లో అరుదుగా కనిపించే కుక్కలు నేడు కొల్లాఫారాల పుణ్యమా అని ఎక్కడ పడితే అక్కడే కుక్కలు బాబోయ్ కుక్కలు అనేలా దర్శనమిస్తూ దాడులు చేస్తూ ప్రజలను భయకంపితులను చేస్తున్నాయి.గ్రామాల్లోను, కోళ్ల ఫారాల వద్ద గుంపులు గుంపులుగా తిరుగడం, రోడ్లపైనే అడ్డంగా నిద్రించడం, ఒంటరిగా వెళ్లే వారిపై దాడులు చేయడం సాధారణ విషయంగా మారిపోయింది.కుక్క కాట్లుకు గురైనవారు, బైక్ లకు కుక్కలు అడ్డంగా పడి ప్రమాదాలకు గురైన వారు రోజూ ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్న వారి సంఖ్య బాగా పెరిగిపోయింది.కుక్కల దాడిలో ఎన్నో మూగజీవాలు ప్రాణాలు కోల్పోగా ఎంతోమంది చిన్నారులు, మహిళలు వృద్ధులు కుక్కకాట్లకు గురై ఆస్పత్రుల పా లవుతున్నారు. నిరంతరం అనేక గ్రామాల్లో కుక్క కాట్ల సంఘటనలు చోటుచేసుకున్నా అధికారులు మాత్రం వాటిని నిర్మూలించకపోవడం లేదా కనీసం నివారించకపోవడం వల్ల ప్రజలు కష్టనష్టాలు ఎదుర్కోవలసి వస్తోంది. ఇప్పటికైనా కనీసం గ్రామ పాలకు లైనా పట్టించుకోని కుక్కల బారిన పడకుండా ప్రజలను రక్షించాలని కోరుతున్నారు.

కౌశల్-2023 క్విజ్ పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: విజ్ఞాన భారతి, ఆప్ క్యాస్ట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రతి సంవత్సరం నిర్వహించే క్విజ్, పోస్టర్ కార్యక్రమం కౌశల్ 2023 పోస్టర్ జిల్లా విద్యాశాఖ అధికారి బి.లింగేశ్వర్ రెడ్డి ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ శాస్త్రవేత్తల గురించి స్వదేశీయ సైన్స్ ఆవిష్కరణలు మన భారతదేశ ప్రగతిని తెలుసుకోవడానికి కౌశల్ ఒక చక్కటి వేదిక అని అన్నారు,ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా భవిష్యత్తులో పోటీ పరీక్షలు కొరకు ఉపయోగం అవుతుందని ప్రతి స్కూల్ నుండి 8, 9, 10 తరగతి విద్యార్థులు పాల్గొనేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలన్నారు. కార్యక్రమంలో కౌశల్ రాష్ట్ర కోఆర్డినేటర్ డి చంద్రశేఖర్ జిల్లా కోఆర్డినేటర్ టి రాజేష్ జాయింట్ కోఆర్డినేటర్ జి నన్యాసినాయుడు జిల్లా సభ్యులు పి శివాజీ పాల్గొన్నారు.

నందబలగ లో జగనన్న ఇళ్ల నిర్మాణాలకు మోక్షం ఎప్పుడు?

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో నంద బలగ జగనన్న లేఅవుట్లో నిర్మాణాలు పురోగతి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నా చందంగా ఉంది. ఆ గ్రామానికి 59 ఇల్లు మంజూరువ్వగా, నిర్మాణాలు చేసినవి 10 మాత్రమే. అందులో రెండు ఇల్లు స్లాబులు అవ్వగా, వివిధ దశలలో ఎనిమిది ఉన్నాయి. అయితే స్థానిక ఇంజనీరింగ్ అధికారి వెంకటరమణ మాత్రం, 49 మంది లబ్దిదారులు నిర్మాణానికి ముందుకు రావడం లేదని, వారికి నోటీసులు ఇచ్చినప్పటికీ పట్టించుకోవడంలేదని ఆయన తెలిపారు. అయితే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జగనన్న లేఅవుట్ ఇల్లు నిర్మాణాలు పూర్తిచేసి గృహప్రవేశాలు చేస్తున్న సమయంలో ఇలా ఇల్లు నిర్మాణాలుకు పురోగతి లేకపోవడం, లబ్ధిదారులు ముందుకు రాకపోవడం, ఇలాజగనన్న ఇల్లు నిర్మాణాలకు పురోగతి లేకపోవడం కారణమని ఆయన అంటున్నారు. ఇకనైనా అధికారులు జగనన్న ఇల్లు నిర్మాణాలపై దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షాతో ప్రజలకు ఆరోగ్య భరోసా

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రజలకు ఆరోగ్య భరోసాను కల్పిస్తోందని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. శుక్రవారం నగరంలోని 32వ సచివాలయం లో 26, 27, 29 డివిజన్లకు సంబంధించి 31, 32, 35 నెంబరు సచివాలయాల పరిధిలోని ప్రజలు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. శస్త్ర చికిత్సలకు అవసరమైన వారిని రిఫరల్ వైద్యానికి సిఫార్సు చేశారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి హాజరైన డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి ప్రజలకు అందుతున్న ఆరోగ్య సేవలపై ఆరా తీశారు. అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. కంటి వైద్య విభాగాన్ని, ఎముకల విభాగాన్ని, సాధారణ వైద్య సేవలను దగ్గరుండి పరిశీలించారు. స్త్రీ,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార శిబిరాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన ఆరోగ్యాన్ని అందించాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని రూపొందించి, అమలు చేస్తున్నారన్నారు. నగరంలో ఇప్పటి వరకు ఆరు వైద్య శిబిరాలు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రాథమిక పరీక్షలు అనంతరం అవసరమైన వారికి మందులతో పాటు ఉపకారణాలను కూడా అందజేయడం జరుగుతుందన్నారు. వైసిపి యువజన నాయకులు ఈశ్వర్ కౌశిక్ మాట్లాడుతూ ఇప్పటివరకు జరిగిన 5 వైద్య శిబిరాల ద్వారా 3,900 మంది ప్రజలు వైద్య సేవలను పొందారన్నారు. 90 మంది వరకు శాస్త్ర చికిత్సలకు రిఫర్ చేయడం జరిగిందన్నారు. నవరత్నాలు అమలు భాగంగా ప్రజా ఆరోగ్యాన్ని కూడా సంరక్షించే బాధ్యతను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీసుకున్నారన్నారు. ఓ వైపు సంక్షేమాన్ని మరోవైపు ప్రజా ఆరోగ్యాన్ని సంరక్షిస్తూ దేశంలోనే ఆదర్శవంతమైన పాలన అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ కమిషనర్ ప్రసాద రావు, కార్పొరేటర్ దుప్పాడ సునీత, వైసిపి నాయకులు కృష్ణారెడ్డి, దుప్పాడ పైడి, ఎస్ అచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలుగా గంటి



విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలుగా రెండవసారి గంటి కోట శాంతిని ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముందుగా జిల్లా అధ్యక్షులు నడు కుదిటి ఈశ్వర్ రావుకి, జిల్లా ఇంచార్జ్ రామరాజు కు, జోనల్ ఇంచార్జ్ చౌదరి కి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందరేశ్వరికి, రాష్ట్ర మహిళా మార్చా అధ్యక్షరాలు నిర్మల కిషోర్ కి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. నాకిచ్చినటువంటి ఈ పదవికి న్యాయం చేసేలా పార్టీకి కట్టుబడి పనిచేస్తూ మహిళా మోర్చా ముందుకు నడిపిస్తూ పార్టీని బలోపేతం చేస్తానన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏదైతే పథకాలు అమలు చేస్తున్నదో వాటన్నిటిని కూడా అర్హులైన వారందరికీ చేకూరేలా చూస్తానని ముఖ్యంగా మహిళలకు ఏవైతే కేంద్ర ప్రభుత్వం కల్పిస్తున్నటువంటి పథకాలను వారికి అందే విధంగా కృషి చేస్తానని మహిళలు ఎక్కువ సంఖ్యలో కార్యకర్తలుగా చేరాలని చేర్చే విధంగా ప్రయత్నిస్తానన్నారు రానున్న కాలంలో గ్రామీణ ప్రాంతాల్లో సైతం మహిళా మోర్చా ను బలోపేతం చేస్తామన్నారు.

గొట్టిపల్లి పంచాయతీలో బాబుతో నేను



విశాలాంధ్ర-మెరకముడిదాం: నారా చంద్రబాబు అక్రమ అరెస్టు గురించి ప్రజలకు వివరిస్తూ, బాబుతో నేను కార్యక్రమం చీపురుపల్లి నియోజక వర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి కిమిడి నాగార్జున సూచనల మేరకు శనివారం మెరకముడదాం మండలం గొట్టిపల్లి పంచాయతీలో ఆ గ్రామ తెలుగుదేశం పార్టీ నాయుకులు ఆధ్వర్యంలో గ్రామం లో ఇంటింటికి తిరుగుతూ, బాబుతో నేను కరపత్రాలు పంచుతూ ఈ వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత జగన్మోహన్ రెడ్డి టిడిపి నాయకులు పైన, కార్యకర్తల పైన, టిడిపి అధినేత శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి మీద అక్రమ కేసులు పెట్టి అన్యాయంగా అరెస్టులు చేసి కక్షపూరిత రాజకీయాలు ఏ విధంగా చేస్తున్నాడో ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తాడ్డీ సన్యాసినాయుడు ఆ గ్రామ టీడీపీ నాయకులు సుంకరి సత్యన్నారాయణ,దామొదల సత్యన్నారాయణ మండల టిడిపి నాయకులు కెంగువ ధనుంజయ, పిన్నంటి సన్యాసినాయుడు, కృష్ణం రాజు, శివరామరాజు, పరసరామ్, మజ్జి శ్రీను మరియు ఆ గ్రామ మహిళలు, టీడీపీ కార్యకర్తలు, యువత తదితరలు పాల్గొన్నారు.

వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్యే అలజంగి జోగారావు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: ప్రభుత్వం జగనన్న సురక్ష ద్వారా అందిస్తున్న వైద్య సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగపరుచుకోవాలని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. శుక్రవారంవెంకంపేట గ్రామంలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజలకు అందుతున్న ఆరోగ్య పరీక్షలతో పాటు అక్కడ వైద్య పరీక్షలు, ఉచిత మందులు ఏర్పాట్లను పరిశీలించారు. రోగులకు ఎక్కడా కూడా ఇబ్బంది కలగకుండా అందరికీ కూడా చక్కని వైద్యం అందేలా చూడాలని ఎమ్మెల్యే సూచించారు. వికలాంగులను, ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బోమ్మి రమేష్, వైస్ ఎంపీపీలు సిద్ధ జగన్నాధ రావు, బంకురి రవికుమార్, స్థానిక సర్పంచ్ తీల్ల కృష్ణారావు, జెడ్పీటీసీ ప్రతినిధి బలగ నాగేశ్వరరావు, ఎంపీపీ ప్రతినిది మజ్జి శేఖర్, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు భీమవరపు కృష్ణమూర్తి, సర్పంచ్లు జక్కు ప్రవీణ్ కుమార్, పండు, మాజీ సర్పంచ్ తీల్ల సుభద్రమ్మ, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, మండల అధికారులు ఏంఅర్ఓ శివన్నారాయాణ, ఈవోపీఆర్డి, వైద్యాధికారులు, వైద్యులు, ఆరోగ్య సిబ్బంది, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు, పాల్గొన్నారు.

గెద్దలుప్పిలో జగనన్న ఆరోగ్యసురక్ష

సీతానగరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభంచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష రోగుల పాలిట వరమని స్పెషల్ ఆఫీసర్ (డ్వామాపిడి) కె.రామచంద్రరావు,తహాశీల్దార్ ఎన్వీ రమణ, ఈఓపిఆర్డీ వర్మలు తెలిపారు.శుక్రవారంనాడు మండలంలోని గెద్దలుప్పి గ్రామసచివాలయంలో జగనన్న అరోగ్య సురక్ష కార్యక్రమాన్ని వారు సందర్శన చేశారు. శిబిరంవద్ద ఏర్పాటుచేసిన కౌంటర్ల ద్వారా అందజేస్తున్న వైద్య సేవలను పరిశీలించారు.400మందికి పైగా రోగులకు వైద్యసేవలు అందించామని వైద్యులు తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జెపిఎస్ హెల్త్ క్యాంప్ లకు రెండువారాల ముందుగానే వైద్య వైద్యశిబిరంలో సీతానగరం, పెదంకలం పిహెచ్సి వైద్యులు ,శిరీష, ఉషారాణి రాధాకాంత్,ప్రభుతేజా, స్పెషలిస్టు వైద్యులు సీతారామరాజు ,విద్యాసాగర్, అపర్ణబాల, శ్యాంబాబు, జగదీష్ లు తనిఖీలు నిర్వహించి మందులు అందజేశారు.కొంతమందిని రిఫర్ కూడా చేశారు.104సిబ్బంది ప్రసాద్, ఈశ్వర రావులు కూడా పాల్గొని సేవలు అందించారు. అంగన్వాడీ సిబ్బంది పౌష్టికాహారం స్టాల్ ఏర్పాటుచేయగా ఐసీడీఎస్ పిఓ సుగుణ, సూపర్ వైజర్ పూర్ణిమలు పాల్గొని దీనివల్ల కలిగే ఉపయోగాలు వివరించారు. కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిది బలగ శ్రీరాములు, జడ్పీటీసీ మామిడి బాబ్జి, మండల వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు బొంగు చిట్టిరాజు, తహశీల్దార్ ఎన్వీరమణ, ఈఓపిఆర్డీ వర్మ, ఎంఈఓ వెంకట రమణ,సిహెచ్ఓ ఎస్వీ రమణ, హెచ్ వి భవానీ, హెచ్ఎస్ శర్మ, సర్పంచులు అల్లు తిరుపతినాయుడు రెడ్డి అప్పల నాయుడు,ఎంపీటీసీ సత్యనారాయణ తదితర నాయకులు, గెద్దలుప్పీసచివాలయం సిబ్బంది సిహెచ్ మోహన్, కె.గౌతమి,శ్రీదేవి, రాజు,అఖిల్, శ్రీరాం, రోజా,సుమా, లావణ్యకుమారి, శ్రీకాంత్, గణేష్ తోపాటు వివిధ సచివాలయాలసిబ్బంది, వైద్యసిబ్బంది, ఆశాకార్యకర్తలు, వాలంటీర్లు,గ్రామస్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. శిబిరంవద్ద ఏర్పాటు చేసిన నమోదు స్టాల్, మందుల స్టాళ్లు, హెల్ప్ డెస్క్, అంగన్వాడి స్టాళ్ల తదితర ఏర్పాట్లను అంతా పరిశీలించారు. సచివాలయం పరిదిలో రిజిస్ట్రేషన్ చేయడంలో వైద్య సిబ్బంది,వాలంటీర్లు పోటీపడి నమోదు చేస్తూ వారిని వైద్య శిబిరాల వద్దకు తీసుకొని రావడం గమనార్హం.

హైస్కూల్ లో నియోజకవర్గ స్థాయి ఆటల పోటీలు

విశాలాంధ్ర- చీపురుపల్లి: చీపురుపల్లి బాయ్స్ హైస్కూల్ లో శనివారం నియోజకవర్గ స్థాయి ఆటల పోటీలు క్రీడాకారుల ఎంపిక కార్యక్రమం ప్రారంభించిన ధీర సంస్థ చైర్మన్, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ తనయుడు డాక్టర్ బొత్స సందీప్, ఎంపీపీ ఇప్పిలి వెంకటనరసమ్మ, జడ్పిటిసి వల్లిరెడ్డి శిరీష, మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్పిలి అనంతం, జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ దన్నాన జనార్ధన, మేజర్ పంచాయతీ సర్పంచ్ మంగళగిరి సుధారాణి శ్రీనివాస్, యువ నాయకులు ఎంపి తనయుడు బెల్లాన వంశీకృష్ణ ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరం అని అన్నారు. డాక్టర్ సందీప్ హెడ్ అండ్ టాస్ వేసి కబడ్డీ పోటీలు ప్రారంభించారు. అనంతరం ఇటీవలే సౌత్ ఆఫ్రికాలో పెట్రోరియాలో జరిగిన 5వ వరల్డ్ కప్ చాంపియన్షిప్లో(టెన్నికాయిట్) గేమ్ లో గోల్డ్ మెడల్స్ సాధించి మరియు డబల్ స్లో మూడవ స్థానంలో బ్రోంజ్ మెడల్ ను సాధించిన గరివిడి మండలం, పిఎస్ లక్ష్మీపురంకు చెందిన రెడ్డి మౌనికకు, కోచ్ యమ్. రామారావును ఘన సన్మానం చేసారు. మౌనిక చీపురుపల్లి ఎస్.వి. ఆర్. డిగ్రీ కళాశాలలో డిగ్రీ రెండవ సంవత్సరం చదువుతున్నారు. కార్యక్రమంలో ఇటకర్లపల్లి సర్పంచ్ మీసాల వెంకటరమణ, ఎంపీటీసీలు గెరిడి రామదాసు, కోరుకొండ దాలయ్య, స్కూల్ కమిటీ చైర్మన్ కర్ణపు అది, పాండ్రంకి రాము, స్కూల్ ఉపాధ్యాయులు, పీడీలు మురళి, సరూప్ చీపురుపల్లి నియోజకవర్గం సోషల్ మీడియా కో-కన్వీనర్ ప్రభాత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

గుడివాడలో అభివృద్ధి, సంక్షేమం, ఆరోగ్యం

విశాలాంధ్ర - భోగా పురం : మండలం లో గుడివాడ గ్రామం లో ఎంపి బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పల నాయుడు నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయాన్ని, రైతుభరోసా కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. అలాగే జల జీవన్ మిషన్ ద్వారా గ్రామంలో ప్రతీ ఇంటికి నీళ్లు అందించడానికి ఇంటింటా కొళాయిలకు శంకుస్థాపన చేశారు. అనంతరం గుడివాడ గ్రామంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని సందర్శించి పరిశీలించారు. గుడివాడ గ్రామంలో సుమారు 2 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. త్వరలో ప్రతి ఇంటికి ఇంటింటా కొళాయిల ద్వారా నీళ్లు అందిస్తామన్నారు. మన అవసరాలు ముందే ఊహించి అన్ని మన గడపవద్దకే అందిస్తున్న సంక్షేమ సారధి జగన్మోహన్ రెడ్డిని మళ్ళీ గెలిపించుకోవాల్సిన భాధ్యత మన అందరిపైన ఉందని అన్నారు. కార్యక్రమంలో వైస్సార్సీపీ మండల కన్వీనర్, ప్పాడ సూర్యనారాయణ రెడ్డి, వైస్ ఎంపీపీ రావాడ బాబు, ఎంఆర్ఓ బంగార్రాజు, ఎంపీడీఓ అప్పలనాయుడు, జడ్పీటీసీ ప్రతినిది పడాల బానుప్రకాష్, మాజీ జడ్పీటీసీ బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్లు దాసరి చంద్రశేఖర్, దాసరి లక్ష్మీ, ఎంపీటీసీ చిల్లా దుర్గా వెంకటలక్ష్మీ సర్పంచులు, ఎంపీటీసీలు, సచివాలయ కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీసీ కుల గణనను ప్రజల్లోకి తీసుకెళ్తాం ...

డిసిసి అధ్యక్షులు రమేష్ కుమార్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : బీసీ కుల గణనను ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరగడ రమేష్ కుమార్ అన్నారు గురువారం స్థానిక ఎడ్ల ఆదిరాజు భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ ప్రియతమ నేత రాహుల్ గాంధీ బీసీ కుల గణనను స్వాగతిస్తూ సాహసోపేత నిర్ణయం తీసుకున్నారని. కుల గణన ద్వారా.. సమాజంలోని అన్ని కులాలకు, ముఖ్యంగ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ఎంతో లాభం చేకూరుతుంది అన్నారు. కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే కుల ఆధారిత జన గణన కావాలని డిమాండ్ చేయడమే కాకుండా, కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో కుల ఆధారిత జన గణనకు శ్రీకారం చుట్టిందన్నారు. దానికి అనుగుణంగా కార్యాచరణ కూడా సిద్ధం చేశామన్నారు ఈ నిర్ణయాన్ని జిల్లా లో గ్రామ స్థాయి వరకు ప్రజలకు తెలిసేలా.. కార్యక్రమాలు చేపడతామన్నారు. బడుగు, బలహీన వర్గాల ఆర్థిక, రాజకీయ స్థితి గతులను మార్చే... బీసీ కుల గణనను ఏపీ లో అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం కూడా చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు సుంకర సతీష్ కుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నాటుసారా నిషేధం పై గ్రామస్తుల ప్రతిజ్ఞ

విశాలాంధ్ర-బొబ్బిలి:నియోజకవర్గపరిధి రామభద్ర పురం మండలం చందాపురం గ్రామంలో నాటు సారా నివారణ గురించి మఆపరేషన్ పరివర్తన అవగాహనా కార్యక్రమం. జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో, అసిస్టెంట్ ఎన్ఫోర్స్మెంట్ సూపరిం టెండెంట్ శైలజారాణి ఆధ్వర్యంలోనాటుసారా నివారణ గురించి ఆపరేషన్ పరివర్తన అవగాహన కార్యక్రమంకు గిరిజనులు నుండి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా సీ.ఐ. జైభీమ్ మాట్లాడుతూ నాటుసారా తయారు చేసినా అమ్మినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తూ, ప్రజలకు నాటుసారా తాగటం వలన కలిగే కష్ట, నష్టాలను వివరించారు. నాటుసారా కి బానిస అవటం వలన కలిగే అనారోగ్య సమస్య లను సచిత్రం గా వివరించారు. అంతే కాకుండా నాటుసారా వల్ల కుటుంబ బాంధవ్యాలు చిన్నాభిన్నం అవుతాయని, సమాజం లో గౌరవాన్ని కోల్పోతారని, ఆర్థిక వెనకబాటు కు గురౌతారని తెలిపారు. కావున గ్రామ ప్రజలందరూ నాటుసారా వ్యాపారం మానుకొని మత్తు నుంచి తేరుకోవాలని తమ కుటుంబ సభ్యులతో ఆరోగ్యం గా సంతోషంగా జీవించాలని గ్రామస్థులందరు నాటుసారా నిర్మూలనలో పాలు పంచు కోవాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామస్థులందరూ నాటుసారా పూర్తిగా మాని వేస్తామని నాటుసారా నిర్మూలనలో డిపార్ట్మెంట్ వారికి పూర్తిసహకారం అందిస్తామని గ్రామస్థులు ప్రతిజ్ఞ చేశారు. సిబ్బంది చంద్రప్రసాద్, జయరాం నాయుడు లు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కష్టపడి పనిచేస్తా

పార్టీ అధ్యక్షుడు బొంగు చిట్టిరాజు

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని 21 గ్రామ సచివాలయాల పరిధిలోని 35గ్రామ పంచాయతీలోని 44గ్రామాల్లో వైఎస్సార్సీపీ బలోపేతం కోసం అహర్నిశలు కష్టపడి పనిచేస్తానని వైఎస్సార్సీపీ మండల అధ్యక్షుడు బొంగు చిట్టిరాజు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి తనను పార్టీకి అధ్యక్షుడిగా సిఫార్సు చేసిన ఎమ్మెల్యే అలజింగి జోగారావుకు,జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ పార్టీపెద్దలకు, ప్రజా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. తానూ ఎల్లప్పుడూ వైఎస్సార్సీపీ బలోపేతం గూర్చి ఆలోచన చేస్తూ, రానున్న ఎన్నికలలో మళ్ళీ వైఎస్ఆరసీపీ అధికారంలోకి రావడానికి,ఎమ్మెల్యే అలజింగి జోగారావును రెండోసారి గతం కంటే రెండింతలు మెజారిటీతో గెలిపించేందుకు కృషిచేస్తానని చెప్పారు. అన్నివర్గాల్లో వైఎస్సార్సీపీ అధినేత,ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి అమలుచేసిన అభివృద్ధి, సంక్షేమపథకాలపట్ల మంచి స్పందన ఉండటంతోరానున్న 2024ఎన్నికలలో వైఎస్సార్సీపీ విజయం తథ్యమని తెలిపారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాలు వల్ల ప్రజల్లో భరోసా పెరిగిందన్నారు. ఎన్నికలు ఆరు నెలల వ్యవధిలో జరనున్నందున ఎమ్మెల్యే జోగారావు నాయకత్వంలో అంతా కలిసికట్టుగా, ప్రణాళిక ప్రకారం పనిచేస్తూ 2024ఎన్నికల్లో మెజారిటీ సాధించడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే జోగారావు కష్టానికి తగిన ప్రతిఫలం వల్ల రెండోసారి టిక్కెట్ ఖరారు చేశారన్నారు. నియోజక వర్గంలో నిరంతరం ప్రజల కోసం అహర్నిశలు కష్టపడి ఎమ్మెల్యే జోగారావు పనిచేస్తూ నియోజక వర్గ అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషి గొప్పదన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం, జగనన్న సురక్ష, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలలో ఎమ్మెల్యే జోగారావు పాల్గొని అందరికీ భరోసాగా ఉంటున్నారని తెలిపారు. పార్టీ అధ్యక్షుడుగా అందరికీ ఎల్లప్పుడూ అందుబాటులోఉండి, మండల-గ్రామ నాయకులను సమన్వయం చేసుకొని పార్టీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని చెప్పారు.

పోలవరం కాలువకై బలవంతపు భూసేకరణ పనులు ఆపాలి

ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మద్దిల రమణ

మా అనుమతి లేకుండా భూముల్లోకి రావొద్దు : రైతులు

ఏపీ రైతుసంఘం ఆధ్వర్యంలో ధర్నా

విశాలాంధ్ర-శృంగవరపుకోట: పోలవరం కాలువ కోసం బలవంతపు భూ సేకరణ పనులు ఆపాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మద్దిల రమణ అధికారులను కోరారు. ఎస్.కోట తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు శుక్రవారం ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రమణ రైతులు అనుమతి లేకుండా ఏ హక్కుతో మీరు రైతుల జిరాయితీ భూముల్లోకి అడుగుపెడుతున్నారు? కనీసం మీకు జిల్లా కలెక్టర్, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఏమైనా అనుమతు ఇచ్చాయో చెప్పాలని తహసిల్దార్ శ్రీనివాసరావుని ప్రశ్నించారు. అనంతరం తహసిల్దార్ శ్రీనివాసరావు ఆ ప్రశ్నలకు బదులిస్తూ మాకు ఏ రకమైన ఆదేశాలు రాలేదని, పోలవరం కాలువకు సంబంధించిన కాంట్రాక్ట్ వర్కర్స్ మా దగ్గరకు వచ్చి సర్వేకి సంబంధించిన పాయింట్లు మాకు అర్థం కాలేదన్నారు. మా రైతు అనుమతి లేకుండా ఎటువంటి సమాచారం ఇవ్వకున్నా పోలవరం పనులు మాత్రం ప్రారంభిస్తే పెద్దఎత్తున పోరుబాటకు దిగుతామని హెచ్చరించారు. మా భూములకు 2013 భూసేకరణ చట్టప్రకారం పరిహారం చెల్లించాలని కోరారు. 2013 భూసేకరణ చట్టంలో నిబంధనలను పాటించాలన్నారు. పోలవరం ఎడమ కాలువ పాత డిజైన్ ఏదైతే ఉందో దాని ప్రకారం కొండ పక్కనుంచి కాల్వ పనులు ప్రారం భించాలని డిమాండ్ చేశారు. అలా చేయడం వలన ప్రభుత్వానికి 2000 ఎకరాల భూమి కొన వలసిన అవసరం కూడా ఉండదని వ్యాఖ్యానించారు. ఆ భూముల సొమ్ము మిగులుతుందని, అంతేకాదు ఆ 2000 ఎకరాలకు సంబంధించిన పేద రైతులకు కొంత ఊరట కలుగుతుందన్నారు. పాత డిజైన్ ప్రకారం కాలువ తీసినట్లైతే ప్రతి సెంట్ భూమికి నీరు అందుతుందని తహశీల్దార్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రత్యేకించి లిఫ్టుకూడా పెట్టవలసిన అవసరం ఉండదని, ఖర్చు తగ్గుతుందని తెలిపారు. రైతుల పట్ల ప్రభుత్వ ఉద్యోగి అయి ఉండి కూడా గవర్నమెంట్ సర్వేయర్ వెంకటరావు రైతులతో అసభ్యకరమైన పదజాలాలు వాడి తిరగబడే విధంగా వ్యవహరించారన్నారు. సర్వేయర్ వ్యవహార శైలి మార్చుకోవాలని హితవుపలికారు. పబ్లిక్ సర్వెంట్ అన్న విషయం మరచి రైతులతో గొడవకు దిగడం సరికాదని రైతులు, జిల్లా సహాయ కార్యదర్శి మద్దిల రమణ వివరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో వసంత సత్యం, నరిస సూరి అప్పారావు, సి హెచ్ గౌరీశ్వరి, సూర్యం, సి హెచ్ భవాని, అంబటి అప్పారావు, కోటాన సన్యాసమ్మ, చింతాడ బంగారమ్మ, చింతాడ కృష్ణమ్మ పాల్గొన్నారు.

ఆ మూడు భవనాల ప్రారంభం ఆపండి..!

హైకోర్టులో రిట్ పిటీషన్ వేసిన భీమసింగి గ్రామస్థుడు

ఈనెల 17న విచారణకు కోర్టు ఆదేశం

వివాద స్పదమైన స్థలం ఇదే..

విశాలాంధ్ర-జామి: మండలంలోని భీమసింగి పంచాయతీ పరిదిలోని ప్రధాన రహదారికి ఆనుకున్న ఉన్న సర్వే నెం198లోని ప్రభుత్వం స్థలంలో నిర్మించి సచివాలయం, ఆర్బికె, వెల్నెస్సెంటర్లను ప్రారంభోత్సవం ఆపాలని కోరుతూ భీమసింగికి చెందిన టి.నారాయణమూర్తి అనే వ్యక్తి హైకోర్టులో రిట్ పిటీషన్ వేసారు. ఈస్థలం పాఠశాలకు సంభందించినదని, ఇక్కడ నిర్మాణాలు ఆపాలని ఆయన పిటీషన్లో కోరారు. దీంతో హైకోర్టు పిటీషన్ను స్వీకరించింది. ఈనెల 17న విచారణకు ఆదేశించింది.

వాస్తవం ఏంటంటే ...

భీమసింగి ప్రధాన రహదారిలోని సర్వే నెం.198లో దాదాపు 17 సెంట్లు స్థలం పాఠశాలకు చెందిన స్థలంగా నమోదైవుంది. కానీ కొన్ని ఏళ్ళగా ఈస్థలం ఖాళీగానే ఉంది. గ్రామంలోని పాఠశాలను గ్రామ కంఠం లో నిర్వహిస్తున్నారు. అక్కడే యుపి పాఠశాలగా ప్రమోట్ అయింది. అంతేకాకు అదనపు భవనాలు కూడా మంజూరయ్యాయి. ఈనేపథ్యంలో ఖాళీగా ఉన్న స్థలాన్ని సచివాలయం, రైతు భరోసాకేంద్రం, హెల్త్అండ్ వెల్నెస్ సెంటర్ భవనాలకు అనుకూలంగా ఉంటుందని మండలంలోని పాలకులు, పెద్దలు నిర్ణయించారు. అందుకు తగినట్లుగా జిల్లా అధికారులకు నివేదిక అందజేసారు. అనంతరం భవన నిర్మాణాలను అనుమతులు రాగానే నిర్మాణాలు జరిగి పోయి ప్రారంభోత్సవాలకు సిద్ధంగా ఉన్నాయి. ఈతరుణంలో భీమసింగికి చెందిన టి. నారాయణమూకర్తి అనే వ్యక్తి హైకోర్టును ఆశ్రయించాడు. అలాగే నిర్మితమైన మూడు భవనాలకు శుక్రవారం ఎస్.నారాయణమూర్తి పేరున నోటీసులును కూడా అంటించడం విశేషం.

అన్ని ఆధారాలను కోర్టుకు : ఎంపిడివో సతీష్

భీమసింగిలో స్థల వివాదానికి సంభందించి అన్ని వివరాలను కోర్టుకు సమర్పిస్తాం. అక్కడ స్థలం పాఠశాలగా నమోదైనా, కిలోమీటరు దూరంలోని గ్రామంలో పాఠశాల ఉంది. కోర్టు ఉత్తర్వులు ప్రకారం పాఠశాల ఆవరణలో భవనాలను నిర్మించరాదని తెలియజేసింది. ఖాళీ స్థలం తప్ప పాఠశాల లేదు. మండల తీర్మాణం మేరకు, పెద్దల ఆదేశాలపై స్థలాల మంజూరు జరిగింది. కొద్ది రోజుల్లో మూడు సెంటర్లు ప్రారంభించాలని నిర్ణయించాం. ఇప్పుడు కోర్టు ఆదేశాల మేరకు ఆపడం జరిగింది.

ఘనంగా జిబి అప్పారావు జయంతి వేడుకలు

విశాలాంధ్ర-జామి: ప్రముఖ స్వాతంత్ర్య సమర యోదుడు స్వర్గీయ గొర్రిపాటి బుచ్చి అప్పారావు జయంతిని శుక్రవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన జామిలోని బజార్సెంటర్లో ఉన్న అప్పారావు విగ్రహానికి స్థానిక ఎస్కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, రాష్ట్ర వెలమ కార్పోరేషన్ చైర్మన్ నెక్కలి నాయుడు బాబు ఆధ్వర్యంలో మండల వైసీపీ శ్రేణులంతా కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జెడ్పిటిసి గొర్లె సరయు, ఎంపిపి ఎస్.అరుణ, మండల పార్టీ అధ్యక్షుడు గొర్లె రవికుమార్, నేతలు సంజీవి, గుడివాడ రాజేశ్వర రావు, చలుమూరి సత్యారావు,కరక దశరధ్, మాజీ ఎపిపి జె. జానకీ రామారావు, వివిద గ్రామాల సర్పంచ్లు, ఎంపిటిసిలు, నేతలు పాల్గొన్నారు.

అలమండలో.. స్వాతంత్ర్య సమరయోదుడు జిబి అప్పారావు జయంతి సందర్భంగా అలమండలోని ఆయన విగ్రహానికి మండల టీడీపీ అధ్యక్షుడు లగుడు రవికుమార్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళి అర్పించారు.అలాగే జామి బజార్సెంటర్లో మాజీ జెడ్పిటిపి బండారుపెదబాబు ఆధ్వర్యంలో టీడీపీ నేతలంతా కలిసి జిబి అప్పారావు విగ్రహానికి పూలమాలలు వేసినివాళి అర్పించి మిఠాయిలు పంచిపెట్టారు. ఇక జిబి.అప్పారావు స్వగ్రామమైన విజినిగిరిలో గ్రామ సర్పంచ్ కిలారి సూర్యారావు ఆధ్వర్యంలో గ్రామ పెద్దలంతా కలిసి జిబి అప్పారావు జయంతిని నిర్వహించారు.

ఆరోగ్య సురక్ష శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-నెల్లిమర్ల: నెల్లిమర్ల మండలం కొండగుంపాంలో శుక్రవారం నిర్వ హించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. శిబిరంలో 623 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు శిబిరాన్ని సందర్శించి రోగులకు అందుతున్న వైద్యసేవలపై ఆరా తీశారు. 45 రోజులు పాటు నిర్వహించనున్న కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ అంబళ్ల సుధారాణి, జెడ్పీటీసీ గదల సన్యాసి నాయుడు, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి అంబళ్ల శ్రీరాములునాయుడు, వైసిపి మండల అధ్యక్షులు చనమల్లు వెంకటరమణ, వైస్ ఎంపీపీ పతివాడ సత్యనారాయణ, టూరిజం డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు, వైద్యులు స్వప్న గాయిత్రి, ప్రశాంత్ రాజ్ పాల్గొన్నారు.

బాడంగిలో నామమాత్రపు జగనన్న సురక్ష

విశాలాంధ్ర-తెర్లాం: తెంటువలస గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం అధికారుల శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు కనీసం పాల్గొనలేదు. కానీ కుర్చీలు వైద్య సిబ్బంది ఖాళీగా దర్శనమిస్తున్నారు. సుమారుగా 10 రోజుల నుంచి జరుగుతున్న ఈ జగనన్న సురక్ష కార్యక్రమానికి స్పందన కరువైందని చెప్పుకోవాలి. అధికారులు నామమాత్రంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఎటుచూసినా అధికారులు సచివాలయ సిబ్బంది వాలంటీర్లు కనిపిస్తున్నారు ప్రజలు అంతగా ఉత్సాహం చూపనట్లు కనిపిస్తుంది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భోగి గౌరీ జడ్పిటిసి పెద్దింటి రామారావు ఎంపీడీవో ఉప తాసిల్దార్ హాజరయ్యారు. గ్రామాల్లోకి 108 వాహనం వచ్చినప్పుడు హాజరైన ప్రజలు కూడా సురక్ష కార్యక్రమంలో లేకపోవడం నామమాత్రంగా అధికారులు నిర్వహించడం జరుగుతుందని తెలుస్తుంది.

ప్రజలకు శ్రీరామరక్ష జగనన్న ఆరోగ్య సురక్ష : ఎంపీపీ ప్రమీల

విశాలాంధ్ర-పాచిపెంట : పేదలకు జగనన్న సురక్ష శ్రీరామరక్షని ఎంపీపీ బి.ప్రమీల అన్నారు. సంక్షేమ పథకాలతోపాటు జగనన్న ఆరోగ్య సురక్ష వంటి కార్యక్రమాల ద్వారా మరోవైపు ప్రజలకు మంచి చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని, ఉప ముఖ్యమంత్రి రాజన్న దొరను, ప్రజలంతా మరోసారి దీవించాలని ఎంపీపీ అన్నారు. శుక్రవారం మండలంలోని కేసలి గ్రామంలో సచివాలయ పరిధిలో స్థానిక సర్పంచ్ సత్తారపు నిర్మల ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రజలందరికీ నాణ్యమైన వైద్యాన్ని అందించి, ఆరోగ్య సమస్యలను దూరం చేయాలనే ప్రధాన ఉద్దేశంతోనే ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. అనంతరం అంగన్వాడీలు ఏర్పాటు చేసిన ప్రదర్శనలను పరిశీలించి, గర్భిణీలకు శ్రీమంతం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కోరిపల్లి రవీంద్ర, ఎంపీటీసీ మదల సత్యవతి స్థానిక నాయకులు కార్యకర్తలు, వైద్యులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రబాబుకు మద్దతుగా సంఘీభావ కార్యక్రమాలు

టీడీపి నియోజకవర్గ ఇంచార్జి విజయ్‌చంద్ర

విశాలాంధ్ర- పార్వతీ పురం: టీడీపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబుకు బెయిల్ మంజూరు చేయాలని, తక్షణమే విడుదల చేయాలని, ఆయనపై పెట్టిన కేసులు రద్దుచేయాలని, జైల్లో ఆయనకు రక్షణతో పాటు ఆరోగ్య చర్యలు తీసుకోవాలని కోరుతూ టీడీపీ నియోజక వర్గ ఇంచార్జి బోనెల విజయ్ చంద్ర ఆధ్వర్యంలో సంఘీభావ కార్యక్రమాలు ముమ్మరంగా జరుగుతున్నాయి.శుక్రవారం మండలంలోని జమ్మిడివలస వీరభద్రపురం గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి .రానున్న సాధారణ ఎన్నికలలో ప్రజలంతా టీడిపి అదినేత చంద్రబాబును సీఎంగా చేయాలని కోరారు. ఇదిలా ఉండగా ఆయన విశాలాంధ్రతో మాట్లాడుతూ నియోజక వర్గంలో రాత్రనక పగలనక టీడీపీ అధినేత చంద్రబాబుకు సంఘీభావాన్ని ప్రకటిస్తూ పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. మూడు మండలాల్లో, పురపాలక సంఘంలో గత నెల రోజులుగా టీడీపీ నిరసనదీక్ష కార్యక్రమాలు పోటా పోటీగా జరుగుతున్నాయని తెలిపారు. కార్యక్రమం లో గొట్టాపు వెంకట నాయుడు, బోను చంద్రమౌళి, పెంట శ్రీను, కోట శ్రీధరరావు, బుడితి శ్రీరాములు, రెడ్డి సింహచలం నాయుడు, ప్రదీప్, కిషోర్, కర్రి రామరాజు, మహందాతనాయుడు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్ట్ అన్యాయం

విశాలాంధ్ర - గుమ్మలక్ష్మీపురం:తెలుగుదేశం నాయకులు నారా చంద్రబాబునాయుడు అరెస్టు చేసి 34 రోజులు అయిందని ఎటువంటి ఆధారాలు లేకుండా అక్రమంగా స్కిల్ డెవలప్మెంట్ కేసులో అరెస్టు చేయడం అన్యాయమని ఆమె తెలియజేశారు. ఆయన ఆరోగ్యం సరిగా లేనందున తక్షణమే సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్కు తరలించాలని ఆమె డిమాండ్ చేశారు చంద్రబాబు నాయుడుకి చర్మ సంబంధించి వ్యాధి వచ్చిందని చెప్పిన ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణంగా ఉందని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం గుమ్మలక్ష్మీపురం మండల కన్వీనర్ పాడి సుదర్శన్ రావు. మహిళా కార్యదర్శి హారిక జానకి. తెలుగుదేశం నాయకులు పోలూరు శ్రీను. నరేష్. దామోదర మరియు తెలుగుదేశం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పార్వతీపురం: నియోజకవర్గ ఇంచార్జి బోనెల విజయ చంద్ర ఆధ్వర్యంలో పార్వతీపురం పురపాలక సంఘంలో ప్రతీ రోజూ ఉదయం పూట మాజీ శాసనమండలి సభ్యులు ద్వారపురెడ్డి జగదీష్, మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు, మాజీ మున్సిపల్ చైర్మన్ ద్వారపూరెడ్డి శ్రీదేవిలు బాబుతో నేను - గుడ్ మార్నింగ్ పార్వతీపురం పేరిట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈకార్యక్రమంలో పార్టీ పెద్దలు పట్టణ పార్టీ అధ్యక్షులు గుంట్రెడ్డి రవికుమార్, కోలా బాబు,వార్డు ప్రెసిడెంట్ గొట్టపు రవిశంకర్, ఐటిడిపి కోఆర్డినేటర్ బార్నాల సీతారాం , కౌన్సిలర్లు కోరాడ నారాయణరావు , తాతపూడి వెంకటరమణ, కోల మధు,అరకు పార్లమెంటు ఉపాధ్యక్షులు గొట్టాపువెంకట నాయుడు, పోలసత్యనారాయణ (పిఎస్ ఎన్) తదితరుల పాల్గొన్నారు.

చీపురుపల్లి: చంద్రబాబుకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని చీపురుపల్లి నియోజకవర్గం టిడిపి నేత పైల బలరాం కోరారు. శుక్రవారం చీపురుపల్లిలో చంద్రబాబు కు మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలని నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా టిడిపి నేతలు మాట్లాడుతూ రాజ్యాంగంలో అందరికీ జీవించే హక్కు ఇచ్చిందని అన్నారు. వైసిపి నాయకులు కక్ష సాధింపులు తో చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేశారు అన్నారు. ఈ కార్యక్రమంలో దన్నాన రామ చంద్రుడు, సారేపాక సురేష్ బాబు,శనపతి శ్రీనివాస రావు,మహంతి అప్పలనాయుడు, గవిడి నాగరాజు,మీసాల నవీన్,దన్నాన సూరప నాయుడు, అరతి సాహు,కుమిలి శ్రీను, శ్రీధర్, రమణ,సబ్బి సోనియా,వాసు, లక్ష్మణరావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు

బిజెపి విజయానికి అందరూ పని చేయాలి

: విశాలాంధ్ర - గజపతినగరం: బిజెపి విజయానికి నియోజకవర్గం లోని ప్రతి ఒక్కరు బాధ్యతగా పనిచేయాలని జిల్లా ఇంచార్జ్ రామరాజు పిలుపునిచ్చారు శుక్రవారం గజపతినగరంలోని పార్టీ కార్యాలయంలో మండల శాఖ అధ్యక్షులు శక్తి కేంద్రాల సభ్యులు సీనియర్ నాయకులతో సమావేశం నిర్వహించారు జిల్లా ఉపాధ్యక్షులు దేవర ఈశ్వరరావు మాట్లాడుతూ నియోజకవర్గంలోని మంచి నాయకత్వం ఉందని సమిష్టిగా పని చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో అల్లూరి రామకృష్ణ దుర్గాప్రసాద్ నవీన్ మండపాక భారతి తదితరులు పాల్గొన్నారు.

ప్రజారంజక సంక్షేమం సీఎం జగన్‌తోనే సాధ్యం

విశాలాంధ్ర - వేపాడ: ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందించి ప్రజారంజక పాలన అందిస్తున్న సమర్థత గల ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యమని శృంగవరపుకోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని వీలుపర్తి సచివాలయ పరిధిలో వెల్దాం గ్రామంలో శుక్రవారం ఆయన 277వ రోజు గడప గడప కార్యక్రమం గురువారం నిర్వహించారు. గ్రామ మాజీ సర్పంచ్ గోకేడ రాజేశ్వరి సత్యంనాయుడు దంపతుల సారథ్యంలో ముందుగా గ్రామంలోని మహిళలు ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావుని పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు, మార్కెటింగ్ చైర్మన్ మూకల కస్తూరి, వైస్ ఎంపీపీ అడపా ఈశ్వరరావు పీఏసిఎస్ మాజీ అధ్యక్షులు గండి శ్రీరామ్మూర్తి, జేసీఎస్ బోజంకి శ్రీను, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు నిరుజోగి వెంకటరావు, అరిగిపాలేం ఎంపిటిసి, టీవీ రమణ, చిన గుడిపాల సర్పంచ్ భోజంకి రామనాయుడు, వైసీపీ నాయకులు, రావాడ వెంకటరావు, పచ్చికూర అప్పలనాయుడు, గోకేడ లక్ష్మణరావు, బీని సన్యాసిరావు, బుర్ర శ్రీను,బీల సతీష్, బాదిరెడ్డి శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్యలో బీ హ్యాపీ బీ హెల్దీ ప్రోగ్రాం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : శ్రీ చైతన్య విద్యా సంస్థలు అత్యంత ఘనంగా ప్రతి నెలా నిర్వహించే 'స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం' లో భాగంగా బీహెల్దీ,బీ హ్యాపీ అను నినాదంతో విద్యార్థులకు ఆహారము- ఆరోగ్యము పట్ల అవగాహన స్థానిక. రింగ్ రోడ్డు వద్ద ఉన్న శ్రీ చైతన్య పాఠశాలలో నిర్వహించడం జరిగిందని ఇలాంటి కార్యక్రమాలు ప్రతి విద్యార్థిలో అవగాహన

పెంపొందించాలనేఉద్దేశం చాలా చాలా మంచిదని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన యన్.ఆర్.ఐ హాస్పిటల్ బృందం తో డాక్టర్ ప్రణతి. గైనకాలజిస్ట్ తెలియచేశారు. అలాగే ఈ కార్యక్రమంలో చైతన్య పాఠశాలల ప్రాంతీయ పర్యవేక్షకులు వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీధర్ బాబు మాట్లాడుతూ ప్రతినెలా విద్యార్థులకు అత్యంత ఉపయుక్తమైన కార్యక్రమాలను శ్రీ చైతన్య విద్యాసంస్థ నిర్వహిస్తున్నదని అందులో భాగంగానే బీహెల్దీ-బీహ్యాపీ కార్యక్రమం ద్వారా కొంతమందికి బి.పి మరియు షుగర్ స్థితిగతులను వైద్య బృందం తనిఖీలు చేశారు. కార్యక్రమంలో పాఠశాల బయాలజీ ఉపాధ్యాయ వర్గం మరియు డీన్లు సత్యనారాయణ సూర్య చంద్ర సాయి కిషోర్ అప్పలనాయుడు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

దౌర్భాగ్య ముఖ్యమంత్రి పాలనలో ఉన్నాం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: రాష్ట్రంలో ప్రజల మధ్యకు రాలేని దౌర్భాగ్య ముఖ్యమంత్రి పాలనలో మనమంతా వున్నామని జనసేన నేత గురాన అయ్యలు అన్నారు.శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక, దుర్మార్గపు పాలన సాగుతోందని విమర్శించారు. అభద్రతా భావం తో సీఎం జగన్ , మంత్రులు నోటికి వచ్చినట్లు మాట్లాడడం సరైన పద్ధతి కాదని హెచ్చరించారు. పవన్ కళ్యాణ్ నామస్మరణ వైసిపికి తారకమంత్రంలా ఉందన్నారు. పవన్ కళ్యాణ్ పై జగన్ వ్యాఖ్యలు ఆయన అసహనానికి నిదర్శనమన్నారు.

దసరా నవరాత్రి మహోత్సవాలు కరపత్రాలు విడుదల

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: బొండాడవీధిలో 130 సంవత్సరంలుగా వేంచేసియున్న శ్రీ మహాగణపతి కామాక్షి సమేత ఏకాంబరేశ్వర స్వామి వారి దేవాలయంలో దసరా నవరాత్రుల మహోత్సవం సందర్భంగా అక్టోబర్ 15వ తేదీ నుండి 24 వ తేదీ వరకు దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడునని పాలకమండలి అధ్యక్షుడు సోమరాజ్ విలేకరుల సమావేశంలో తెలియజేసారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ఓంకార ఆచార్య సిద్ధాంతి మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాలులో భాగంగా 15వ తేదీ ఆదివారం కామాక్షి అమ్మవారి చెంత కలశ స్థాపన ఏర్పాటు చేసి ఉత్సవాలను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంనకు ఉపసభాపతి కోలగట్ల వీరభద్రస్వామి, కార్పొరేటర్ కేదారిశెట్టి సీతారామమూర్తి విచ్చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగాధారాచారి, కాకినాడ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం అధ్యక్షుడు సోమరాజ్ చేతులు మీదుగా ఉత్సవాలు కరపత్రాలు విడుదల చేసారు.

గర్భస్థ లింగ నిర్ధారణ చేస్తే క్రిమినల్ కేసులు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: గర్భస్థ లింగ నిర్ధారణ చేసినవారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ ఎస్.భాస్కరావు హెచ్చరించారు. గర్భధారణ పూర్వ మరియు గర్భస్థ పిండ ప్రక్రియ చట్టం-1994 అమలుపై జిల్లా స్థాయి, ఉప జిల్లా స్థాయి సలహా కమిటీ సమావేశాలు శుక్రవారం డిఎంఅండ్‌హెచ్ఓ కార్యాలయంలో జరిగాయి. ఈ సమావేశంలో డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ భాస్కరరావు మాట్లాడుతూ చట్టంలోని అంశాలను వివరించారు. సమావేశంలో వ్యాధినిరోధక టీకా అధికారి, పిసిపి అండ్ డిటి నోడల్ ఆఫీసర్ డాక్టర్ అచ్యుతకుమారి, డిప్యూటీ డిఅండ్‌హెచ్ఓ డాక్టర్ ఎన్.సూర్యనారాయణ, స్త్రీవ్యాధి వైద్య నిపుణులు డాక్టర్ అరుణ శుభశ్రీ, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ఆర్.సుజాత దేవి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ పివిఎస్ జయలక్ష్మి, నేచర్ ఎన్‌జిఓ ప్రతినిధి జికె దుర్గ, ప్రయివేటు స్కానింగ్ సెంటర్ల ప్రతినిధి డాక్టర్ జెసి నాయుడు, చినతల్లి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై సదస్సు

విశాలాంధ్ర - రామభద్రపురం : మండల పరిధిలో ఉన్న ఆటో డ్రైవర్లకు బొబ్బిలి రూరల్ సీఐ ట్రాఫిక్ నిబంధనలపై శుక్రవారం మధ్యాహ్నం స్థానిక పోలీస్ స్టేషన్లో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సులో ఆయన మాట్లాడారు. ఆటోలు రోడ్డుపైనే నిలుపుదల చేస్తే ట్రాఫిక్ అంతరాయం కలుగుతుందని, కావున ఆటోలను పార్కింగ్ ప్రదేశాలలో లేదా రోడ్డు కు దూరంగా నిలుపుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సురేంద్ర నాయుడు ఆటో డ్రైవర్లు కిరాణా దుకాణదారులు పాల్గొన్నారు.

పలు ప్రాంతాల్లో కమిషనర్ పర్యటన

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: నగరంలో వివిధ ప్రాంతాలలో కమిషనర్ ఆర్ శ్రీరాములు నాయుడు సుడిగాలి పర్యటనలు చేశారు. పారిశుద్ధ్యానికి విఘాతం కలిగించే వారిపై అపరాద రుసుములు విధించారు. ట్రాఫిక్ కు అంతరాయంగా ఉన్న చిరు వ్యాపారులను క్రమబద్ధీకరించారు. పెద్ద చెరువు ట్యాంక్బండ్ రోడ్డు వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను గమనించారు. ఆర్టీసీ కాంప్లెక్స్ వాటర్ ట్యాంక్ వద్ద, మయూరి జంక్షన్ ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ సుధాకర్ రావు, పారిశుధ్య పర్యవేక్షకులు పాల్గొన్నారు.

మానసిక వికలాంగులకు అల్పాహార విందు

విశాలాంధ్ర - వేపాడ : మండలంలోని వావిలపాడు గ్రామానికి చెందిన స్వర్గీయ మిడతాడ సింహాద్రప్పడు కుమారులు శ్రీనివాసరావు, చంద్రబాబునాయుడు, కుమార్తె హేమలత. వివరాల్లోకి వెలితే తండ్రి సింహాద్రప్పడు మృతి చెంది మూడేళ్లు కాగా ఆయన మూడో వర్ధంతి రోజైన శుక్రవారం ఈయన కుమారులు, కుమార్తె సంయుక్తంగా నియోజకవర్గంలోని కొత్తవలసలో గల చైతన్య మానసిక వికలాంగుల పాఠశాలలో 100మంది విద్యార్థులకు శుక్రవారం ఉదయం అల్పాహార విందును ఏర్పాటు చేసి తమ ఉదారతను చాటుకున్నారు. ఈ కుటుంబం తండ్రి జ్ఞాపకార్థం చేసిన మంచి పనికి వావిలపాడు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసారు.

ప్రజారోగ్య సంరక్షణే...జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యం

విశాలాంధ్ర-శృంగవరపుకోట : ప్రజారోగ్య సంరక్షణే... జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యమని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు అన్నారు. ఎస్.కోట మండలం, పోతనాపల్లి గ్రామ సచివాలయం పరిధిలోని, పోతనాపల్లి కృష్ణాపురం పంచాయితీలకు సంబంధించి, పోతనాపల్లి గ్రామంలో శుక్రవారం ప్రారంభమైన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, వైస్ ఎం.పి.పి సుధారాజు దంపతులు సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజలకు చేరువ కావడానికి ఇప్పటికే అనేక పథకాలను అందిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తాజాగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రజల సంరక్షణ కోసం ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. అనంతరం వైద్యులకు, వైద్య సిబ్బందికి పలు సూచనలు జారీ చేసారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట ఎం.పి.పి సండి సోమేశ్వరరావు, జెడ్పీటిసి ఎమ్.వెంకటలక్ష్మి, స్థానిక సర్పంచులు కూనిరెడ్డి వెంకటరావు, యామిని, ఎం.పి.టి.సి శ్రీదేవి, ఎస్.కోట సర్పంచ్ జి.సంతోషికుమారి, ఎం.పి.టి.సి సన్యాసప్పుడు, మాజీ ప్రజాప్రతినిధులు పోతయ్య, కె.వెంకటరావు, బుజ్జి, రాంబాబు, నాయకులు అప్పలరాజు, రామకృష్ణ, కిట్టు, గోవింద, రవి, కిషోర్ రాజు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శేషుబాబు, పంచాయితీ విస్తరణాధికారి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఎస్.కోట మండలం, పోతనాపల్లి సచివాలయ పరిధిలో శుక్రవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో కడుబండి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా

పాల్గొన్నారు. క్యాంపును సందర్శించిన ఎమ్మెల్యే కడుబండి వైద్యులతో మాట్లాడి ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలు, వైద్య పరీక్షలపై ఆరా తీశారు. ఎమ్మెల్యే కడుబండి వెంట స్టేట్ డైరెక్టర్ వాకాడ రాంబాబు, వైస్ ఎంపీపీ పినిశెట్టి వెంకటరమణ, పోతనాపల్లి గ్రామ సర్పంచ్ కూనిరెడ్డి వెంకటరావు, ఎంపిటిసి కూనిరెడ్డి శ్రీదేవి, కృష్ణాపురం సర్పంచ్ యామినీదేవి, జె.సి.ఎస్ మండల ఇంచార్జ్ వాకాడ సతీష్, పెనుగంటి జగదీష్, మోపాడ కోటి, తలారి అనంత్, మండలంలో ఉన్న సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, సోషల్ మీడియా కన్వీనర్ మామిడి బుజ్జి, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు ఉన్నారు.

వేపాడ: మండలంలోని నల్లబిల్లి సచివాలయం పరిధిలో శుక్రవారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిభిరం విజయవంతంగా జరిగింది. ఈ వైద్య శిభిరంలో సుమారు 454 మందికి పైగా రోగులు హాజరై అన్ని రకాల జబ్బులకు నిపుణులైన వైద్యులచే పరీక్షలు చేయించుకొని చికిత్సలు తీసుకొని ఉచితంగా మందులు అందుకున్నారు.రోగుల వ్యాధి నిర్ధారణ కోసం అక్కడికక్కడే ల్యాబ్ పరీక్షలు జరపగా వైద్యులు మెరుగైన చికిత్సలు అందించారు.ఈ వైద్య శిభిరంలో మండల ప్రత్యేకాధికారి లక్ష్మీనారాయణ, ఎంపీడీఓ పట్నాయక్,వైస్సార్ క్రాంతిపథం ఏపిఎం రొంగలి శ్రీనివాసరావు, ఉపాధి హామీ ఏపీఓ ఆదిలక్ష్మి,ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు, వైస్ ఎంపీపీ అడపా ఈశ్వరరావు, జేసియస్ కన్వీనర్ బోజంకి శ్రీను, ఐసీడియస్ సూపెర్వైజర్ భాగ్యవతి, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ ఈర్లె సన్యాసినాయుడు గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సూర్యకుమారి, ఎంపీటీసీ సభ్యురాలు ఈర్లె చిన్నమ్ములు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

బొబ్బిలి : జగనన్న ఆరోగ్య సురక్ష పథకం రక్త హీనత లోప పోషణ నివారణ కు పోషకాహార నివారణ నివారణ అవగాహన ప్రదర్శన కార్యక్రమం శుక్రవారం మండలం మండలం కోమటిపల్లి గ్రామంలో అంగన్వాడీ ప్రాజెక్ట్ అధికారిని జాగాన విజయలక్ష్మి ఆదేశాల మేరకు గ్రామంలో అంగన్వాడి కార్యకర్తలుయాళ ఈశ్వరమ్మ వెలమలమంగ , భవాని వాకాడ అన్నపూర్ణ చేపట్టిన ప్రదర్శనకు చిన్నారులు తల్లిదండ్రులు బాల్యంతులు గర్భిణీలు నుండి విశేష స్పందన లభించింది.

తెర్లాం:బాడంగి మండలం తెంటు వలస గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం అధికారుల శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు

కనీసం పాల్గొలేదు కానీ కుర్చీలు వైద్య సిబ్బంది ఖాళీగా దర్శనమిస్తున్నారు. సుమారుగా 10 రోజుల నుంచి జరుగుతున్న ఈ జగనన్న సురక్ష కార్యక్రమానికి స్పందన కరువైందని చెప్పుకోవాలి. అధికారులు నామమాత్రంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భోగి గౌరీ జడ్పిటిసి పెద్దింటి రామారావు ఎంపీడీవో ఉప తాసిల్దార్ హాజరయ్యారు.

వంగర: జగనన్న ఆరోగ్య సురక్ష తో అందరికీ, ఇంటింటికి వైద్య సేవలు అందజేయడం జరుగుతుందని ఎంపీపీ సురేష్ ముఖర్జీ,జెడ్పీటీసీ ప్రతినిధి కరణం సుదర్శన రావు అన్నారు. శుక్రవారం మండలం శివ్వాం గ్రామంలో నిర్వహించిన జనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎంపీపీ సురేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్య శిబిరాన్ని ఎంపీపీ సురేష్,జెడ్పీటీసీ ప్రతినిధి కరణం సుదర్శన రావు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ ఇ వో మిరియాల

నర్సింగరావు,హెల్త్ అసిస్టెంట్ వెంకన్నతహశీల్దార్ ఐజాక్, ఎంపిడిఓ శశిబూషనరావు, పంచాయతీ ఆఫీసర్ గొబ్బూరి విజయ్ కుమార్, సర్పంచి ప్రతినిధి బొక్కల వెంకటప్ప లనాయుడు వైఎస్ఆర్సీపీ నాయకులు, వైద్య శాఖ సిబ్బంది, ఆశ వర్కర్లు అంగన్వాడి కార్యకర్తలు, పంచాయతీ సెక్రెటరీ వలంటీర్లు, పాల్గొన్నారు.

సీతానగరం: మండలంలోని గత నెల30 నుండి వివిధ సచివాలయంలలో నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలలో 104వైద్య సిబ్బంది మెరుగైనవైద్యచికిత్సలు చేస్తూ సేవలు అందించేందుకు కృషి చేస్తున్నారు. వైద్యుల సూచనలు మేరకు వారి వాహనంలో ఈసిజీ, ఎక్స్ రేలు తీస్తున్నారు. గతంలో

104సిబ్బంది రోజుకొక గ్రామానికీ వెళ్లి వైద్య సేవలు అందించి నెలకు సరిపడే మందులు అందజేసేవారు. ఇటీవల కుటుంబ వైద్యం పేరిట నిర్వహిస్తున్న కార్యక్రమంలో కూడా వారు మెరుగైన సేవలు అందిస్తున్నారు. నేడు జగనన్న ఆరోగ్య సురక్షలో కూడా కీలకమైన పాత్ర పోషిస్తున్నట్లు 104 సిబ్బంది దుర్గాప్రసాద్, ఈశ్వరరావులు తెలిపారు.

గజపతినగరం: ప్రజారోగ్య రక్షణకే ప్రభుత్వం ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపట్టిందని గజపతినగరం ఎంపీపీ జ్ఞాన దీపిక జడ్పిటిసి గార తౌడులు అన్నారు.

శుక్రవారం గజపతినగరం మండలంలో కొనిస గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు బెల్లాన త్రినాధ రావు బూడి వెంకటరావు ఎస్ రాము కుమార్ ఎంపీడీవో కొవ్వాడ కిషోర్ కుమార్ మరియు వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు

మెరకముడిదాం: ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదలు పాలిట వరం అని అన్నారు. శుక్రవారం నాడు రామాయవలస సచివాలయం లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం ను సందీప్ పరిశీలించారు. ఈ సందర్భంగా సందీప్

మాట్లాడుతూ పేదలుకు ఎంతో ఉపయోగం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో ఎపి డి ఓ రత్నం, ఎం ఈ ఓ ప్రసాద్ రావు, మండల వై సీరియస్ పీ నాయకులు వెంకటరావు రమణ రాజు వేణుగోపాల రావు, డాక్టర్లు, సచివాలయం సిబ్బంది, సర్పంచు లు, ఎం ఇ టి సి లు తదితరులు పాల్గొన్నారు.

గుర్ల: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా చోడవరం గ్రామాల్లో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమనికి ధీరా ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ బొత్స సంధిప్ బాబు ముఖ్య అతిధిగా పాల్గొని హెల్త్ క్యాంపులను ప్రారంభించారు. ముఖ్యంగా సందీప్ ఓ డాక్టర్ గా ఓ పెద్ద ఆస్పత్రిలో విధులు కూడా నిర్వహిస్తున్నారు కాబట్టి ఈ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ప్రతి ఒక్క వ్యక్తి వారు చేయించుకున్న ఆరోగ్య పరీక్షలను పరిశీలించి వారి ఆరోగ్య సమస్యల గురించి పూర్తిస్థాయిలో అక్కడికక్కడే ఆయన వివరించి వారికీ తగిన మందులు స్వయంగా సంధిప్ గారు పంపిణీ చేసి ప్రజలతో ఆయన మమేకమయ్యారు. ఈ కార్యక్రమంలో వైకాపా జిల్లా కార్యవర్గ సభ్యులు పొట్నూరు సన్యాసినాయుడు, జడ్పిటిసి అప్పలనాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు స్వామి నాయుడు, సర్పంచ్ పద్మ, గరిడ సర్పంచ్ సూర్య, అప్పలరాజు, సురేష, ఎంపీడీవో కళ్యాణి, ఎంపీటీసీ జోగినాయుడు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైసిపితోనే రాష్ట్రంలో సంక్షేమ పాలన

ఎంపీ బెల్లాన చంద్రశేఖర్

విశాలాంధ్ర-నెల్లిమర్ల: వైసిపితోనే రాష్ట్రంలో సంక్షేమ పాలన సాధ్యమని ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ అన్నారు. నెల్లిమర్ల మండలం కొండగుంపాంలో రైతుభరోసా కేంద్రం, వెల్నెస్ సెంటర్ ని శుక్రవారం ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ వైసిపితోనే గ్రామ స్వరాజ్యం సాధ్యమని చెప్పారు. ప్రజలకు కావాల్సిన అన్ని అవసరాలు సచివాలయాల్లో అందిస్తున్నారని చెప్పారు. వచ్చే సార్వత్రిక ఎన్నికలలో వైసిపి ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ అంబళ్ల సుధారాణి, జెడ్పీటీసీ గదల సన్యాసినాయుడు, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి అంబళ్ల శ్రీరాములు నాయుడు, వైసిపి మండల కన్వీనర్ చనమల్లు వెంకటరమణ, వైస్ ఎంపీపీలు పతివాడ సత్యనారాయణ, సారిక వైకుంతం, సర్పంచులు పతివాడ అప్పన్న, గుంటమాని ఉమా మహేశ్వరరావు, తహశీల్దార్ ధర్మరాజు, ఎంపీడీఓ రామారావు పాల్గొన్నారు.

ఫోర్ట్ సిటీ పాఠశాలలో స్వచ్ఛభారత్

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: పట్టణంలో ఉన్న ఫోర్ట్ సిటీ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ కేవీపీ రాజు (శివ) మాట్లాడుతూ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ చైర్మన్ చంటి, ప్రిన్సిపాల్ రోయినా ఖాన్, డైరెక్టర్లు మధు, అశోక్, నీలిమ తదితరులు పాల్గొన్నారు

కంటి శస్త్ర చికిత్సలు

విశాలాంధ్ర - బెలగాం : జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా 24వ ప్రపంచ దృష్టి దినోత్సవం సందర్భంగా గురువారం పార్వతీపురం జిల్లా ఆసుపత్రిలో జిల్లా ఆసుపత్రి సూపరెంటెండెంట్ డా. బి. వాగ్దేవి పర్యవేక్షణలో కంటి వెలుగు విభాగం డా. సుకుమార్, డిపిఎం, సివిల్ సర్జన్ ఆధ్వర్యంలో డా. ఎం. వెంకటేష్ సిఎఎస్ సివిల్ అసిస్టెంట్ సర్జన్ 10మంది కంటి రోగులకు కేటరాక్ట్, కంటి పొరలు, కంటి రెప్ప పై ఉన్న కాయలు తొలగించి వారికి ఉచితంగా శస్త్ర చికిత్సలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా ఆఫీసర్, సివిల్ సర్జన్ డా. శ్యామల, ఆప్తాల్మిక్ ఆఫీసర్ టి. శ్రీనివాసరావు, ఎఎన్ఎం సిహెచ్ ఉమ, ఆశా ఎస్. మంగమ్మ పాల్గొన్నారు.

నారాయణ పాఠశాలలో విజయదశమి వేడుకలు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: పట్టణంలో రింగురోడ్డు వద్ద ఉన్న నారాయణ పాఠశాల పైడితల్లి భవన్లో శుక్రవారం విజయదశమి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రభావతి దేవి , ఆర్.ఐ రాజేష్ , ప్రైమరీ కో- ఆర్డినేటర్ దమయంతి విచ్చేసారు. విద్యార్థులు నవదుర్గా వేషధారణలో విచ్చేసారు. సంగీత సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

దివ్యాంగ విద్యార్థులకు ఫిజియోథెరపీ

విశాలాంధ్ర -రేగిడి : రేగిడి ఆమదాలవలస మండలం విద్యా వనరుల కేంద్రంలో శుక్రవారం దివ్యాంగ విద్యార్థులకు ఫిజియోథెరపీ నిర్వహించారు. ఫిజియోథెరపీతోనే వారికి అవయవాలు నయమవుతాయని ఆర్థోపెడిక్ డాక్టర్ ఎం. భరద్వాజ్, ఎంఈఓ వరప్రసాదరావు అన్నారు. దివ్యాంగ విద్యార్థులు డాక్టర్లు చెప్పిన వ్యాయామాలను ఇంటివద్ద చేయాలన్నారు. కార్యక్రమంలో మహేశ్వరి,ఏసీ సూర్యరావు, కెంబూరు వెంకటరమణ, కృష్ణ, చంద్రరావు ఉన్నారు.

ఇండియన్ రెడ్ క్రాస్ సబ్ డిస్ట్రిక్ట్ బ్రాంచ్ ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - శృంగవరపుకోట: జిల్లా చైర్మన్ కేఆర్డి ప్రసాద్ ఆదేశాల మేరకు ఇండియన్ రెడ్ క్రాస్ సబ్ డిస్ట్రిక్ట్ బ్రాంచిని ఏర్పాటు చేయాలని రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా మేనేజ్మెంట్ కమిటీ సభ్యుడు డి.సూర్యారావు, జీవితకాల సభ్యుడు ధనుంజయ తహశీల్దార్ డి.శ్రీనివాసరావుని శుక్రవారం కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా డి.సూర్యారావు మాట్లాడుతూ సంస్థ నిబంధనలు మేరకు లైఫ్ మెంబర్షిప్ సభ్యత్వం 25 ఉండాలని కానీ మనకి లైఫ్ మెంబర్లుగా 43 మంది, ఒక పాటర్న్, ఒక వైస్ పాటర్న్ సభ్యత్వాలు ఉన్నాయని గుర్తు చేశారు. తహశీల్దార్ శ్రీనివాసరావు స్పందిస్తూ వచ్చే వారంలో ఏదో ఒక రోజు ఈ కార్యక్రమాన్ని జరుపుదామని హామీ ఇచ్చారు.

విద్యార్థులకు వాలీబాల్ కిట్లు పంపిణీ

విశాలాంధ్ర - చీపురుపల్లి: చీపురుపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గరివిడి శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ కాలేజ్ విద్యార్థులకు వాలీబాల్ కిట్లను వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు ఇప్పిలి అనంతం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గొల్లలపాలెం సర్పంచ్ గొర్లె శ్రీరాములునాయుడు, కర్లం పిఎసిఎస్ అధ్యక్షులు చందక గురునాయుడు, పీ.కే పాలవలస ఎం.పీ.టీ.సీ బైరెడ్డి లక్ష్మణరావు,పెరిపి సర్పంచ్ కోరాడ పృధ్వి, మేటపల్లి ఎం.పీ.టీ.సీ ఈశ్వరరావు పాల్గొన్నారు

వర్మీ కంపోస్టు అమ్మకం



విశాలాంధ్ర - సీతానగరం: మండలంలోని పెదబోగీల గ్రామపంచాయతీ చెత్త సంపద కేంద్రంలో వానపాములతోతయారుచేసిన రెండువేల కేజీల వర్మీ కంపోస్టును 20వేల రూపాయలకు అమ్మినట్లు ఈఓపిఆర్డీ వర్మ,పంచాయతీ ఈఓ వెంకటరావులు తెలిపారు. తోటపల్లి జట్టు ట్రస్టు యజమాని డాక్టరు పారినాయుడు కోనుగోలు చేసి డబ్బులు చెల్లించారన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు బాడంగి విద్యార్థులు

విశాలాంధ్ర - తెర్లాం బాడంగి: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో వచ్చే నెలలో జరగనున్న రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్, బేస్ బాల్ పోటీలకు గురువారం పొరాదిలో జరిగిన జిల్లా స్థాయి సెలెక్షన్స్ లో అండర్ 14 మరియు 17 బాల బాలికల విభాగంలో బాడంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి అత్యధికంగా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పి.డి గొర్లె బంగారునాయుడు తెలిపారు. ఎంపికైనవారిలో టి.దిలీప్, ఎం.కార్తీక్,ఎం.శ్రీనివాస్ కె.రోహిత్ డి.గోవింద ఎం.సందీప్ ఆర్.కిరణ్ ఎం.దేవకి,ఎం.ప్రసన్న,కె.జ్యో తి, కె.రమ్య,కె.తులసి ఎన్.వరలక్ష్మి, ఎం.మౌనిక ఉన్నారు.

బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా బొబ్బిలి శీను

విశాలాంధ్ర విజయనగరం టౌన్: భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా బొబ్బిలి శీనును ఆ పార్టీ నియమించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం భారతీయ జనతా పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు పూర్తిస్థాయిలో కృషి చేస్తానన్నారు. రానున్న కాలంలో గ్రామస్థాయిలో సైతం తిరిగి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు తెలిసేలా చూస్తానన్నారు . ప్రస్తుతం రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు అత్యంత దారుణంగా ఉందన్నారు. జిల్లాలో అభివృద్ధి పేరుతో ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారన్నారు. తనను జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోవడం సంతోషంగా ఉందన్నారు. దీనికి భారతీయ జనతా పార్టీ నాయకులందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

చిన్నారుల కుటుంబాన్ని పరామర్శించిన ఎస్టీ కమీషన్ చైర్మన్

విశాలాంధ్ర, కురుపాం: కురుపాం మండలం పొలంగూడ లో ఇటీవల పసరుమందు వికటించి మృతి చెందిన ఇద్దరు చిన్నారుల కుటుంబాన్ని రాష్ట్ర ఎస్టీ కమీషన్ చైర్మన్ డా.డి.వి.జి శంకర రావు శుక్ర వారం పరామర్శించారు. చిన్నారుల కుటుంబానికి ధైర్యం చెప్పారు. చిన్నారి మృతి పట్ల సంతాపాన్ని తెలిపారు. అనంతరం అదే గ్రామంలో నిర్వహించిన వైద్య శిబిరాన్ని సందర్శించారు. వైద్య శిబిరంలో స్వయంగా వైద్య పరీక్షలు చేశారు. గుమ్మలక్ష్మీపురం భద్రగిరి 50 పడకల ఆసుపత్రిని సందర్శించిన చైర్మన్ రోగులతో మాట్లాడారు. రోగులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు.

ఏనుగుల సమస్యపైన, తాగునీరు, రహదారులు వంటి మౌళిక సదుపాయాలు పట్ల ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ,సాధికారత అధికారి కె శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.